నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి : రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ ఉత్పత్తులకు ఇచ్చే మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని అబ్బనికుంటలో గల రైతు భవన్ లో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రైతుపండించిన పంటకు మద్దతుధర చట్టబద్ధత కల్పించడంతోపాటు ఇతర న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గత 15రోజులుగా ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడిలేకుండా మద్దతు ధరకు చట్టబద్ధత సాధ్యంకాదని, రైతు సంఘాలు సంఘటితం కావాలని అందుకు గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించే రైతుజాతను వరంగల్ జిల్లా నుండి ప్రారంభించాలన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న రైతుల నుండి నేరుగా వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటరమణ, ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ మారుగంటి యాదగిరిచార్యులు, నైనాల గోవర్ధన్, రైతు సంఘం నాయకులు సోమ రామ్మూర్తి, ఓదెల రాజయ్య, ఊరటి హంసల్‌రెడ్డి, సిరుల రవీందర్, బుచ్చిరెడ్డి, జెండా అంబయ్య, పిరయ్య, మోహన్‌రావు, పసునూరి రాజు, చుంచు రాజేందర్, సుధమల్ల భాస్కర్, వరికల కిషన్ రావు, కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు

సమాచారం ఇచ్చిందని కోడల్ని కాల్చివాతలు పెట్టిన అత్తమామలు



నవతెలంగాణ-దుగ్గొండి

అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడంతోపాటు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చిందని చేతిపై వాతలు పెట్టడంతో గాయపడిన ఓ మహిళ నర్సంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి తల్లిదండ్రులు దుగ్గొండి పోలీసులను మంగళవారం ఆశ్రయించారు. పోలీసుల కథనం ప్రకారం.. దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన అడుప కోమల, బుచ్చయ్య దంపతులకు కుమార్తె నాగరాణిని నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన జల్లి శారద, బుచ్చయ్య కుమారుడు నరేష్‌కు ఇచ్చి 2017లో ఘనంగా వివాహం చేశారు. నరేష్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండడంతో కట్నం కింద ఎకరం భూమి, 15 తులాల బంగారంతో పాటు రూ.2 లక్షలు ముట్టజెప్పారు. వీరి వైవాహిక జీవితంలో వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె జన్మించారు. ఇదిలాఉండగా గడిచిన ఏడాది కాలంగా వీరిమధ్య తరచు గొడవలు జరుగుతున్నాయి. అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నట్లు బాధిత కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వరంగల్‌లో కొన్ని నెలల కిందట నరేష్ ఒక ఇల్లును కొనుగోలు చేసి పుట్టింటి నుండి రూ.40 లక్షలు తీసుకురావాలని ఒత్తిడి చేసినట్లు నాగరాణి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మూడు నెలల కిందట నరేష్ బెల్టుతో కొట్టడంతో నాగరాణి గాయపడింది. పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ అనంతరం దీక్షకుంటకు వెళ్లారు. అనంతరం తరచూ గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి నాగరాణిపై నరేష్ చేయి చేసుకున్నాడు. ఈ విషయం ఆమె తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పగా, ఈ విషయం తెలుసుకున్న ఆమె అత్తమామలు జల్లి శారద, బుచ్చయ్యలు మంగళవారం సరాతముతో నాగరాణి చేతిపై కాల్చి దాడి చేశారు.

ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు మంగళవారం ఉదయం దీక్షకుంట గ్రామానికి వెళ్లగా కుటుంబ సభ్యుల పై దాడి చేయగా బాధితురాలి సోదరుడు రఘుతలకి గాయమై మూడు కుట్లు పడ్డాయి. బాధితుల ఫిర్యాదు మేరకు భర్తపై, అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్ తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని మోత్యతండాలో దుర్గమ్మ పండుగ నిమిత్తం టెంట్ (పాండా) వేస్తుండగా ప్రమాదవశాత్తు 11కేవీ కరెంట్ వైర్లు తెగిపడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించటంతో మంగళవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎంజీఎంలో పోస్ట్ మార్టం చేయించి మత దేహాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు తగిన అవకాశం కల్పించాలని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

గత 25 సంవత్సరాలుగా తాను కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని వివరించారు. అనంతరం తన బయోడేటాను మహేష్ కుమార్ గౌడ్ కు అందించారు.

అర్హులందరికీ గ్యారెంటీ పథకాల వర్తింపు

- **వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ది చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్ లతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై మునిసిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్‌వేర్ ద్వారా లబ్దిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీల్లో అవసరమైన మేర ప్రజాపాలన సేవాకేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, తెల్ల రేషన్ కార్డు, ఆధార్‌కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్‌నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు.

గృహజ్యోతి క్రింద ఎంపికైన లబ్దిదారులకు జీరో బిల్లు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తుదారులు ఎంపీడీఓ, మ్యూనిసిపల్ కార్యాలయాల్లో, జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఏర్పాటుచేసే 12 ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా తప్పులను సవరించుకోవాలని, కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ మ్యాచ్ ఐతే సదరు లబ్ధిదారులను గ్యారంటీ పథకాల క్రింద ఎంపిక చేసామని, వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరో సారి సరైన వివరాలు నమోదు చేయాలనిన్నారు. తెల్లరేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేయాలని, ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదరు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలన్నారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల్లో తప్పుల సవరణ కు అవకాశం : జీడబ్ల్యుఎంసీ అదనపు కమీషనర్

ప్రజాపాలన దరఖాస్తులో తప్పుల సవరణ, స్వీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని బల్దియా అదనపు కమీషనర్ అనీసుర్ రషీద్ అన్నారు .మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్‌హాల్‌లో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ, దరఖాస్తుల స్వీకరణకు అనుసరించాల్సిన మార్గదర్శకాలపై ఈ-సేవ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కమీషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించు టకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ, కలెక్టర్, ఇంచార్జీ కమీషనర్ ఆదేశాల మేరకు గతం లో స్వీకరించిన దరఖాస్తు ల్లో తప్పుల సవరణ చేయడం తో పాటు ప్రజా పాలన పోర్టల్ లో పెరు లేని వారు దరఖాస్తులను హన్మకొండ జిల్లా బల్దియా పరిధిలో 6, వరంగల్ జిల్లా పరిధికి సంబంధించి 6 మొత్తం12 కేంద్రాల్లో స్వీకరిస్తారని, గతంలో దరఖాస్తుచేసిన వారుఆయా కేంద్రాలకు ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్,రేషన్ కార్డ్, గ్యాస్ సంబంధిత జిరాక్స్ పత్రాలు వెంట తీసుకెళ్ళి సవరణ చేసుకో వాలని, సవరణకు ఎలాంటి దరఖాస్తుఫారం అవసరం లేదని, ఆపరేటర్లు నేరుగా సవరణ చేస్తారని ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వేరు వేరు రిజిస్టర్ లో నమోదు చేస్తారని, ప్రజాపా లన పోర్టల్‌లో పరిశీలన తర్వాత అవసరం మేరకు దరఖాస్తు ఫారం ఇస్తారని ప్రజలు కేంద్రాలకు ఎలాంటి దరఖాస్తు ఫారంలు తీసుకొని రాకూడదని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత ధృవ పత్రాల జిరాక్స్ పత్రాలతో రావాలని, 6 గ్యారంటీల్లో ఏసవరణ కోరుతున్నారో స్పష్టంగా తెలియజేయాలన్నారు.

ఆపరేటర్‌లు లాగిన్‌లను దుర్వినియోగ పరిస్తే కఠినచర్యలు తప్పవని, అద్దెకుఉండే వారు సదరుఅద్దె ఇంటి డీటైల్స్ ఇవ్వడం వల్ల ఇంటి యాజమాన్యాలకు ఎలాం టి నష్టం ఉండదని, గతంలో నిర్వహించిన ప్రజాపాలన కా ర్యక్రమంలో 95శాతం దరఖాస్తులను స్వీకరించామని కొత్త గా దరఖాస్తు చేసుకొని వారు మాత్రమే దరఖాస్తు చేసుకో వాలని ఈ సందర్భంగా అదనపు కమీషనర్ తెలిపారు.

బల్దియా పరిధిలో దరఖాస్తు సవరణ స్వీకరణ కేంద్రాలు ఇవే...

హనుమకొండ పరిధి ఖాజీ పేటసర్కిల్ ఆఫీస్-2 సుబేదారి వాటర్‌ట్యాంక్, ఈ-సేవ నక్కలగుట్ట కార్యాలయం, ఈ-సేవ కమ్యూనిటీ హాల్ మచిలీ బజార్, ఈ-సేవా అశోక సర్కిల్ నయీమ్ నగర్, ఈ-సేవ వరంగల్ పరిధి బల్దియా ప్రధాన కార్యాలయం పోచమ్మ మైదాన్, ఈ-సేవ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం-1 హెడ్ పోస్టాఫీసు, ఈ-సేవ శివ నగర్, ఈ-సేవ కరీమాబాద్.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి నగదు బదిలీ అమలు చేయాలి : జీఎంపీఎస్



నవతెలంగాణ-నర్సంపేట

రెండో విడుత గొర్రెల పంపిణీకి నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేసి గొర్రెల పంపిణీలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కుర్మలు రెండో విడుత గొర్రెల పంపిణీ కోసం డీడీలు తీసి ఎదురు చూస్తున్నారన్నారు. ఒక్కో డీడీ పేరిట రూ.43,750 చెల్లించి అప్పులపాలై వడ్డీలతో భారం పడి నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. రూ.2లక్షల యూనిట్ చొప్పున గొర్రెలను పంపిణీలో చేసి లబ్దిదారులకు నగదు బదిలీ పథకం అమలు చేసి ఆదుకోవాలని ఇందుకోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమారస్వామి, భాషబోయిన శ్రీను, జక్క వెంకన్న, ఆవుల రాములు, తోటకూరి రాజయ్య, వల్లె రవి, తోగరు కుమార్, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజాపాలన



నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొన సాగుతుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తిర్మలాయపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సహకారంతో విద్యార్థులకు కంప్యూటర్లు, ఆటవస్తులు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించింది దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. మండల అధికారుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉండాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అధిక శాతం అమలవుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ రాం మ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ కేసు, మైనర్ డ్రైవింగ్ కేస్ లలో వాహనం సీజ్ చేయబడితే 2024 మార్చి 4 నుండి 16 వరకు వరంగల్ 2వ క్లాస్ కోర్టులో లోక్ అదాలత్ ఉందని, ఏమైనా కేసులు ఉంటే, కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా పరిష్కరించబడునని ట్రాఫిక్ సిఐ శ్రీధర్ పేర్కొన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు, వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్. డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్ మరియు మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలి. మైనర్ డ్రైవింగ్ కేసుల కు సంబంధించిన కేసులు ఉన్నవారు, బర్త్ సర్టిఫికెట్, ఎస్ఎస్‌సీ మెమో తీసుకుని రావాలన్నారు.

మనువాద బీజేపీ మోడీ పాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-వరంగల్

దేశ సంపదను కొల్లగొట్టి మతోన్మాద విధానాలతో ప్రజా సమస్యలను గాలికొదిలి పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న బీజేపీ మోడీ ప్రభుత్వానికి చరమగీతంపాడాలని, సామాజిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. మంగళవారం కమ్యూనిస్టు కో-ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఎంసీపీఐ (యూ)ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. మతోన్మాద కార్పొరేట్ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి, ప్రజాస్వామ్యం పరిరక్షించాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అయినా భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేసేవిధంగా మనువాద నియంతత్వ విధానాలకు పాల్పడుతూ మోడీ ప్రభుత్వం రైతుల, కార్మికుల, ప్రజల హక్కులను కాలరాస్తుందని గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి అప్రజాస్వామిక పద్ధతుల్లో పాలన కొనసాగిస్తూ వ్యక్తిగత స్వేచ్ఛని హరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని సంకల్పంతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల ఐక్యతను చీల్చాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని భారతదేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే బీజేపీ మోడీ పాలనకు ముగింపు పలకాలని,అవినీతి అవకాశవాద రాజకీయ పార్టీలను సైతం ఓడించే దిశలో అన్నివర్గాలు ఏకంకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రవి, గుండెబోయిన చంద్రయ్య, నాగెల్లి కొమురయ్య, గడ్డం నాగార్జున, నర్రప్రతాప్, కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ, కనకం సంధ్య, మాస్ సావిత్రి, కంచ వెంకన్న, కన్నం వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు కందికొండ కుమార స్వామి, కొత్త కొండ రాజమౌళి, ఎండి.ఇస్మాయిల్, గుగులోతు అరుణ్, ఎల్లబోయిన రాజు,ఎగ్గని మల్లికార్జున్, ఐతం నాగేష్, అప్పనపూర్ నర్సయ్య, ఎండి.ఉస్మాన్, మంద భద్రయ్య, జూలూరి ఇందు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువరైతు బలవన్మరణం



నవతెలంగాణ-గీసుగొండ

పంట పెట్టుబడికి అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే పంట దిగుబడి సరిగ్గా రాక కుటుంబ పోషణ భారమై, అప్పులు తీర్చే మార్గం లేక జీవితంపై విరక్తి చెందిన యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గీసుగొండ మండలంలోని ఆరేపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకన్న కథనం ప్రకారం మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన గువ్వాడి మోహన్‌రావు (32) తనకున్న 3 ఎకరాల్లో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేయగా పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాక అప్పులు మిగిలాయి. అప్పులు ఇచ్చిన వారు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఎలా చెల్లించాలో అర్థంకాక మోహన్‌రావు ఆదివారం ఉదయం ఇంటి సమీపంలో పురుగు మందుతాగి పడిపోయాడు. మోహన్‌రావును గమనించిన తల్లి గువ్వాడి కవిత రోదిస్తూ కోడలును కేకలు వేయడంతో కృష్ణవేణి బయటకు వచ్చి కింద పడివున్న భర్తను వెంటనే 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి ఎంజీఎంకి తరలించింది. రెండురోజులు నుండి చికిత్స పొందుతున్న మోహన్‌రావు మంగళవారం మృతి చెందారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మృతుడి భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-నెక్కొండ

చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు చురుకుగా రాణించాలని జిల్లా స్థాయి, జాతీయస్థాయిలో ఆడి దేశానికి మంచి పేరు తీసుకురావాలని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ జాటోత్ వినోద్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలోని ఎస్టీ హస్టల్ లోని విద్యార్థులతో క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ బ్లాక్ లెవెల్‌స్థాయి పోటీల్లో కబడ్డీ, రన్నింగ్, ఖో ఖో తదితర ఆటల్లో ప్రతిభను చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.చదువుతోపాటు క్రీడను కూడా ప్రతిరోజు అలవారుచుకోవాలని, క్రీడలతో మంచి ఆరోగ్యము, ఆరోజంతా ఉల్లాసంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం నేషనల్ వాలంటరీ జాటోత్ వినోద్, సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్



నవతెలంగాణ-హన్మకొండ

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల కోడ్ రాకముందే పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం హంటర్ రోడ్ లోని టీఎస్ యుటిఎఫ్ భవన్‌లో జరిగిన హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని , పెండింగ్ లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని అన్నారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు ఆటంకంగా ఉన్న టెట్ పై ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడించాలని అన్నారు. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కంటే ముందే ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ఎన్నికైన ఆరు నెలల్లోగా పిఆర్సి అమలు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పారని ఈ మేరకు పిఆర్సి ని కూడా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సదాశివరెడ్డి, పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.రవీందర్‌రాజు, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్.మల్లిక్, సిహెచ్.లింగారావు, కే.మోజెస్, పి.చంద్రయ్య, ఏ.రాజారామ్ , తిరునగరి శ్రీనివాస్, కే.సదానందం, వి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఐసెట్ నోటిఫికేషన్ విడుదల



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అద్వర్యం లో కాకతీయ యూనివర్సిటీ 2024 విద్యా సంవత్సరం లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న టీఎస్‌ఐసెట్ -2024 నోటిఫికేషన్ ను కేయూ వీసీ, టీఎస్‌ఐసెట్ 2024 చైర్మన్‌ఆచార్య తాటికొండ రమేష్ మంగళ వారం కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డిలతో కలిసి విడుదల చేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరం లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సు లలో ప్రవేశాల కొరకు ఆన్లైన్ లో నిర్వహిస్తున్న టీఎస్‌ఐసెట్ 2024 కోసం విద్యార్థులు ఆన్లైన్ లో మార్చి 7 నుంచి ఏప్రిల్ 30వరకు తమదరఖాస్తు చేయాలన్నారు. ఇతరులకు రూ. 750లు, ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు రూ. 550లు దరఖాస్తు రుసుము చెల్లించాలన్నారు. రూ.250లు అపరాధ రుసుంతో మే 17 వరకు, రూ.500లు అపరాధ రుసుంతో మే 27వరకు సమర్పించవచ్చునని వివరించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులో ఏవైన తప్పులు, పొరపాట్లు ఉన్నట్లయితే మే 17 నుంచి 20 వరకు మార్పులు చేసుకోవచ్చు అని, మే నెల 28 వ తేది నుంచి హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని నోటిఫికేషన్‌లో వెల్లడించారు. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షా జూన్ నెల 4 వ తేదిన 2 సెషన్ లు, జూన్ నెల 5 వ తేదిన ఒక సెషన్ నిర్వహిస్తునట్టు వెల్లడించారు.

జూన్ నెల 15న ప్రాథమిక కీ, జూన్ 16 నుంచి 19 మధ్య ప్రాథమిక కీలో వచ్చిన అభ్యంతరాల స్వీకరణ ఉంటాయి అని, చివరి కీ మరియు ఫలితాలను జూన్ 28న విడుదల చేస్తునట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి.వరలక్ష్మి డీన్ ఆచార్య పి.అమరావేణి, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య ఎం.సదానందం, డాక్టర్ సీ హెచ్.రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే తప్పుడు ఆరోపణలు

- బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మంద శ్యామ్

నవతెలంగాణ-హన్మకొండ



ఎటువంటి ఆధారం లేకుండా ఓటమి భయంతోనే బిఎస్పిపై కాంగ్రెస్, బీజేపీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చేస్తోందని బిఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మంద శ్యామ్ అన్నారు. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్యామ్ మాట్లాడుతూ ఓటమి భయంతోనే బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు తమరి ఆధీనంలో మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూన్నారని తస్మాత్ జాగ్రత్త ఇలా ఎటువంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం ఎవరు చేసినా వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో వరంగల్ అధ్యక్షులు మాసాని రమేష్, ఉపాధ్యక్షురాలు చిత్రపు పుష్పితాలయ, వరంగల్, హనుమకొండ మహిళా కన్వీనర్‌లు రాజేశ్వరి, నీలిమ, వరంగల్ తూర్పు, పశ్చిమ అధ్యక్షులు జన్ను అనిల్, నితిన్ మీనాస్, బహుజన నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ, హనుమకొండ జిల్లా నుండి అర్హులైన 100 మంది మైనారిటీ అభ్యర్థుల నుండి గ్రూప్-1 సర్వీసెస్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఈ నెల 22 వరకు ఆహ్వానించడం జరుగుతుందని, 45 రోజులు అనుభవజ్ఞులైన ఫాకల్టీ ద్వార ఉచిత శిక్షణ అందించబడుతుందన్నారు. మరిన్ని వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, హనుమకొండ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్ ఎస్ 9, సుబేదారి , హనుమకొండలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 7330990322. సంప్రదించాలని కోరారు.

తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

నవతెలంగాణ-దామెర



ఇటీవల నూతనంగా బదిలీపై వచ్చిన పరకాల ఆర్డీఓ నారాయణ దామెర తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన ధరణిపై సమస్యలను, మీసేవ పెండింగ్ ఫైళ్లను తనిఖీ చేసి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించి వైద్యాధికారి మంజులను ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, నాయబ్‌తాసిల్దార్ యూసఫ్ ఖురేషి, ఆర్ఐ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గడల కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరారం, బావుపేట, ఎల్కతుర్తి, జీలుగుల, దామెర, తిమ్మాపూర్, కేశవాపూర్ పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడు లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ పదవ తరగతిలో పాఠశాలలో ఎక్కువ జీపీఎసాధించిన విద్యార్థులకు రూ.1,116 లు నగదు, అలాగే మండలం స్థాయి లో 10/10 జీపిఎ సాధించిన వారికి రూ.5వేలు నగదు ఇవ్వనునట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, అధ్యక్షులు గడల కుమార్, బాసిక నాగరాజు, చిదురాల మహేష్, కోటగిరి చిరంజీవి, అంబాల మల్లేష్, నర్రా పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాల ఏర్పాటు

- కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజా పాలనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులలో మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు సంబంధించిన సరైన వివరాలను నమోదు చేసేందుకు ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజా పాలన సేవా కేంద్రాలలో లబ్ధిదారుల పూర్తివివరాలను ఆపరేటర్లు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఎంపిడివోలకు సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ఎంపిడివోలు, జీడబ్ల్యూఎంసీ, పరకాల పురపాలక శాఖ అధికారులతో మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్, గృహజ్యోతి పథకాల కు దరఖాస్తు చేసుకున్న ప్రజలు ఏవైనా వివరాలు ఇవ్వనట్లయితే వాటిని సరిచేసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో ప్రజల నుండి వచ్చే వివరాలు ఏవిధంగా నమోదు చేయాలనే అంశంపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షను నెంబరు, గృహజ్యోతి సంబంధించిన విద్యుత్ మీటర్ నెంబర్‌తో పాటు రేషన్ కార్డ్, ఆధార్‌కార్డు పూర్తి వివరాలు ప్రజా పాలన దరఖాస్తు లో ఉండాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులలో గ్యాస్ నెంబరు, విద్యుత్ సర్వీస్ నెంబర్ ఇవ్వనివారు, అసమగ్ర వివరాలను ఇచ్చినవారు ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో సరిచేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రజల నుండి వచ్చే వివరాలను ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా ఆపరేటర్లు నమోదుచేసేవిధంగా ఎంపీడీవోలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో ప్రజలు మహాలక్ష్మి గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వాటిలో సరైన వివరాలు లేనట్లయితే ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎలా నమోదు చేయాలని అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జడ్పీ సీఈవో విద్యాలత, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డీఆర్డిఓ నాగ పద్మజ, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల కమిషనర్ నరసింహ, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పోచమ్మ కుంటను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నగరంలోని 54వ డివిజన్ పోచమ్మకుంటను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం 54వ డివిజన్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హనుమాన్ దేవాలయం ఎదుట అపూర్వ ఎన్‌క్లెవ్ వద్ద రూ.20 లక్షలతో పైప్‌లను అభివృద్ధి పనులను ప్రారభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలకు, వడ్ల సంఘాలకు ఉప్పర కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్‌ఏర్పాటు చేస్తానన్నారు. కాలనీలో పర్యటిస్తూ రోడ్లు, కాలువలను మున్సిపల్ ఏఈ, డిఈలతో కలిసి పరిశీలించారు. పోచమ్మ స్మశాన వాటికను మోడల్ స్మశాన వాటికను చేస్తానని, డివిజన్‌ను మోడల్ డివిజన్ గా మారుస్తానన్నారు. అవసరమైన వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఏఈ, డిఈలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, గుంటి కుమార్, కూర సురేందర్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కొండుక ప్రదీప్ కుమార్, నల్ల సత్యనారాయణ, గుంటి స్వప్న, వరుణ్‌గౌడ్, సుమన్, సురేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ సమస్యలను ఎదుర్కొంటున్న రైతాంగం

- ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు ముమ్మిడి శ్రీకాంత్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రైతులకు తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరరాక ఒకవైపు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మరో వైపువిత్తనాలను నాటిన నుండి రైతు పంటను మార్కెట్‌కు తరలించే వరకు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు మమ్మిడి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం హనుమ కొండ రాంనగర్ సుందర య్య భవన్ లో జిల్లా ఆల్ ఇండియా కిసాన్ సభలో ఏఐకేఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాల్లో రైతులు ధరణి సమస్యపై అనేక ఏళ్లుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పద్ధతి అనుసరించి రైతుల భూమి వివరాల రికార్డులు తప్పులతడకగా చేసి రైతులను గందరగోళానికి గురిచేసిందన్నారు. భూసమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులను నియమించి క్షేత్ర స్థాయి గ్రామసభల ద్వారా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. గ్రామాల్లో జమాబంధీ జరిగిన రోజుల్లో భూ రికార్డులు, రైతులు వివరాలు వుండేవని తిరిగి పకడ్బందిగా జమాబంధీ వుండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుబంధు ఆచరణలో వస్తున్న సమస్యల నేపథ్యంలో చర్చించి ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు అధిక మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.

జిల్లాల్లో రైతుల సమస్యలను గ్రామ స్థాయిలో అధ్యయనం చేసి పరిష్కరించాలన్నారు. సమావేశంలో తొలుత ఢిల్లీ సరిహద్దుల్లో మరణించిన వారికి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య, నాయకులు బండి పర్వతాలు, జిఎంపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, ఎం.మోహన్‌రావు, నాగరాజు, పి వి.శ్రీనివాస్, సారంగం, నారాయణ రెడ్డి, హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే మరింత అభివృద్ధి : ఎంపీపీ



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మహిళా సాధికారతతోనే మరింత అభివద్ధి సాధ్యమని ఎంపీపీ జక్కుల అనితరమేష్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో స్త్రీ శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా ది నోత్సవ వారోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ వ్యవస్థ బాగుంటుందన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు హక్కులు, విధులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సిడిపిఓ స్వరూపరాణి మాట్లాడుతూ ఆడ మగ అనే లింగ వివక్ష లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఆడపిల్లలను ఉన్నత స్థాయిలోకి తీసుకురావడానికి పైచదువులు ముఖ్యం అనే భావన కలిగి ఉండాలన్నారు. సఖి కేంద్రం అడ్మిన్ హైమావతి మాట్లాడుతూ బాలికలు మహిళలపై జరుగుతున్న హింస నివారణ కోసం అవగాహన సదస్సులు మహిళల్లో పెట్టుబడి పురోగతిని వేగవంతం చేయడానికి సూచనలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. అనంతరం వద్ధ అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి, డీహెచ్‌ఇడబ్ల్యూ డీఎంసీ కళ్యాణి, డిసిపియు సోషల్ వర్కర్ సునీత, సూపర్వైజర్లు అనిత, సుశీల, స్వరూప, ప్రసూన, రేణుక, పోషణ అభియాన్ బీసీ తేజశ్రీ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం హేయం

నవతెలంగాణ-పరకాల

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ పై తప్పుడు ప్రచారాలు చేయడం హేయం అని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్‌పీపై తప్పుడు కథనాలతో దుష్ప్రచారం చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజాసేవకై ,నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలపై, రైతు సంక్షేమ అభివద్ధిపై ,బడుగు బలహీన వర్గాల అభివద్ధిపై అంకితభావంతో పనిచేస్తూ ముందుకు వెళుతుంటే దిగజారుడు ఆరోపణలు చేయవద్దన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఆముదాలపల్లి మల్లేశం గౌడ్, పెండ్యాల మహేందర్, మేకల విష్ణు, కళ్యాణరాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



90 శాతం సబ్సిడీతో గ్రీన్ హౌస్ నర్సరీ

నవతెలంగాణ-శాయంపేట

ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూములు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీతో గ్రీన్ హౌస్ నర్సరీలు అందిస్తున్నట్లు ప్రజ్వల్ సంస్థ క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి, పల్నాటి రాంబాబు, షేక్ గౌస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీకి లక్ష రూపాయలు ఉండగా మారి సంస్థ కేతి సంస్థతో ఒప్పందం చేసుకొని 90% సబ్సిడీ తో కేవలం 10,000 రూపాయల డిపాజిట్ చేస్తే నర్సరీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులందరూ బుధవారం తహరాపూర్ గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసే అవగాహన సదస్సుకు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం తో హాజరుకావాలని వారు తెలిపారు.

ఉరి వేసుకొని మైనర్ బాలిక ఆత్మహత్య

నవతెలంగాణ-దామెర

ఉరివేసుకుని ఓ మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఊరుగొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా దీపకుంటకు చెందిన వరికుప్పుల వెంకన్న తన కుటుంబంతో గత రెండు నెలలుగా ఊరుగొండలో నివాసం ఉంటూ బావులు పూడిక తీస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమవారం తండ్రితో పనులకు వెళ్లిన వరికుప్పుల రమ్య (16) తనకు నలతగా ఉందని వెళతానని చెప్పి మధ్యాహ్నం ఇంటికి వచ్చింది. సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిస్థితిని విచారించారు. మంగళవారం కుటుంబ సభ్యులు అందరు పనులకు వెళ్లగా తలుపులు వేసుకుని ఇంట్లో స్లాబ్ కొక్కానికి చున్నీతో ఉరివేసుకుని మృతిచెందింది. బయట పనుల్లో ఉన్న రమ్య వదిన ఎంత పిలిచినా స్పందించక పోవడంతో విషయాన్ని అత్తమామలకు సమాచారం అందించింది. ఇంటికి చేరుకున్న వారు తలుపును తొలగించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వారు వచ్చి చూసి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భారతదేశ అభివృద్ధిలో సీఏల ప్రత్యేక పాత్ర


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



చార్టెడ్ అకౌంటెంట్లు నవ భారత నిర్మాణంలో దేశ ఆర్థిక పరిపుష్టికి కీలకపాత్ర పోషిస్తున్నారని యువత సీఏ కోర్స్ అభ్యసించడానికి ముందుకు రావడం సంతోషకరమైన పరిణామమని ప్రముఖ చార్టెడ్ అకౌంట్ పూర్వ వరంగల్ బ్రాంచ్ ఆఫ్ఎస్ఆర్ఐసి ఆఫ్ఐసిఏఐ అధ్యక్షులు సిఏ పీవీ.నారాయణరావు అన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ఇండియా వజ్రోత్సవాల సందర్భంగా వరంగల్ బ్రాంచ్ ఆఫీస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా సీఏ పి.వి నారాయణరావు గతంలో వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులుగా విశేష సేవలు అందించినందుకు గాను, రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఐసిఏఐ అందించిన విలువైన సేవలకు ఘనంగాసన్మానించారు. కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన మేనేజింగ్ కమిటీ చైర్మన్ సీఏ భగవాన్‌దాస్ ముందాడ,తక్షణ మాజీ చైర్మన్ సిఏ. హరికష్ణ రాయబారపు, అతిథులుగా ఎస్ ఆర్ ఐ సి ఆఫ్ ఐసిఏఐ సిఏ గీత, ప్రముఖ చార్టెడ్ అకౌంట్లు, పివీ.నారాయణరావు చేసిన సేవలు ఏఏ రంగంలో వారు సల్పిన విశేష కృషి ఎంతోమంది యువ విద్యార్థులు చార్టెడ్ అకౌంటెంట్ చదవటానికి ముందుకు వస్తున్నారని వారు కొనియాడుతూ శాలువతో సన్మానించారు.

డాక్యుమెంటరీ ఆవిష్కరించిన తహశీల్దార్

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ చరిత్రపై తీసిన డాక్యుమెంటరీని మంగళవారం తహశీల్దార్ సుభాషిని విడుదల చేశారు. శాయంపేట గ్రామానికి చెందిన ఆర్‌సిని ట్యూబర్ చేరాల రాకేష్ కాకతీయులకాలంలో నిర్మించిన ఆరు శతాబ్దాల చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి చరిత్రను కళ్ళకు కట్టినట్లుగా తెలియజేస్తూ డాక్యుమెంటరీ తయారు చేశారు. ఈ డాక్యుమెంటరీని తహసిల్దార్ సుభాషిని చేతుల మీదుగా విడుదల చేశారు.

డాక్యుమెంటరీ తీసిన రాకేష్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియాను వెంటనే మంజూరు చేయాలి

నవతెలంగాణ-దుగ్గొండి



గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి గీతా కార్మికులకు న్యాయం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పొగాకు సమ్మయ్య గౌడ్‌ను సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లో నిధులు లేక పోవడం వల్ల, అధికారులు తాటి చెట్టు పై నుండి పడి గాయపడి, చనిపోయిన గీతా కార్మికులకు ఎక్స్ గ్రేసియా చెల్లించలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ పరామర్శలో గోపగాని వెంకట్ గౌడ్, తోటకూడి రామదాసు గౌడ్, ముంజల రాజేందర్ గౌడ్, పెరుమాండ్ల శ్రీరామ్ గౌడ్, బోడిగే భద్రసేన గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, పొగాకు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షునిగా నగేష్



నవతెలంగాణ-పాలకుర్తి

సోమేశ్వరఆటో యూనియన్ జనగామ రూట్ అధ్యక్షులుగా మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన బక్క నగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని తొర్రూరు దుర్గమ్మ ఆలయం ఆవరణలో మంగళవారం పాలకుర్తి,జనగామ రూట్ ఆటోయూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడుగా గుగులోతు బాలు, కార్యదర్శిగా గోనె కిరణ్, కోశాధికారిగా మామిండ్ల కరుణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు.

గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టుబడిన సంఘటన మంగళవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై అయ్యేల శ్వేత చెప్పిన వివరాల ప్రకారం. రోజువారీ పెట్రోలింగ్‌లో భాగంగా మధ్యాహ్నం మండల కేంద్రం నుండి బోతల పర్రె గ్రామం మీదుగా పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామ శివారులో మూడవత్ అనసూయ వ్యవసాయ బావి వద్ద ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ఆమె వద్ద నాలుగు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, గుడుంబా తయారీకి కావలసిన మూడు సరుకులు ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై శ్వేత తెలిపారు.

2024-25 సంవత్సర రుణ వార్షిక బడ్జెట్ రూ. 3632.11 కోట్లు

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-డెస్క్

జిల్లాలో క్రాప్ రుణాల కింద రూ.991.47 కోట్లు, టర్మ్ రుణాల కింద రూ.458.57 కోట్లు, ఎంఎస్ఎం ఈ కింద రూ.146.03 కోట్లు, మొత్తం వార్షిక ప్రణాళిక రూ.3102.85 కోట్లు కాగా రూ.2259.51 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చెప్పారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మిగతా రుణ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ప్లాన్లో పెండింగ్ యూనిట్లు, పీఎంఈజీపి పెండింగ్ యూనిట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, టర్మ్ రుణాలు, ఎంఎస్ఎంఈ, స్వయం సహాయక సంఘాలు, విద్యా, హౌసింగ్, ముద్ర, మెప్మా రుణాలన్నింటిలో లక్ష్యసాధన మార్చిలోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కొత్తగా పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల చేతి గుర్తుల వారికి ఆర్థిక సాయం అందించడమే కాకుండా వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారికి రూ.15 వేల రూపాయల టూల్ కిట్లు అందిస్తుందన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డుల ద్వారా కామన్ సర్వీస్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్డీఎం శ్రీధర్, డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ వినోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.





మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేయూతనిస్తుందని విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాలల పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సహకారంతో పరీక్ష ప్యాడ్స్, స్కేల్స్, పెన్సిల్, పెన్నులను 1500 మందికి అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ దాతల సహకారాన్ని ప్రతి విద్యార్థిని, విద్యార్థి సద్వినియోగం చేసుకొని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో పదికి పది జీపీఏ సాధించాలని సూచించారు. పదికి పది జిపిఏ సాధించే వారికి మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక చేయూతనందిస్తూ అండగా ఉంటుందని తెలిపారు. పాలకుర్తి మండలంతో పాటు కొడకండ్ల, రాయపర్తి, లింగాల గణపురం, దేవరుప్పుల మండలాలకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చేయూతనందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సాహిత్య రచనల పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-దెస్క్

సాహితీ వేత్తలు విశ్రాంత అధ్యాపకులు ఉప్పలోజు బ్రహ్మాచారి, బచ్చన్నపేట డాక్టర్ లింగంపెల్లి రామచంద్ర, గుండ్లగుడెం, ఆలేరు వాస్తవ్యులు వ్రాసిన సాహిత్య రచనలను జెడ్‌పిఎస్‌స్ బచ్చన్నపేట గ్రంథాలయానికి బహూకరించారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాలతో గౌరవంగా సన్మానించారు.



'గృహజ్యోతి' సద్వినియోగం చేసుకోవాలి

- ఎన్పీడీసీఎల్ డీఈ ఎం.హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ డిఈ ఎం.హుస్సేన్ నాయక్ సూచించారు. మంగళవారం సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా డిఈ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగమైన గృహజ్యోతి పథకంలో రేషన్ కార్డు కల్గి ఉన్న విద్యుత్ వినియోగదారులు నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పొందటానికి నేటికీ వివరాలూ ఇవ్వని వినియోగదారులు, అర్హతుండి, జీరో కరెంట్ బిల్లు రానివారు ఎవరైనా ఉంటే మీ మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాలకు వెళ్ళి ప్రజాపాలన అప్లికేషన్ నంబర్, ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఫోన్ నంబరు,విద్యుత్ సరఫరా వాడకం సర్వీసు నంబర్ల వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు.ప్రభుత్వం ద్వారాగా మిగిలిన అర్హుల జాబితా విద్యుత్ శాఖకు చేరగానే అర్హులకు జీరో కరెంట్ బిల్లు ఇస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 24 గంటల నిరంత విద్యుత్ సరఫరాకు విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అనవసర లైన్‌క్లియర్‌లు తీసుకోవద్దని ఆదేశించారు.ఈకార్యక్రమంలోఎడిఈ జి.సత్యనారాయణ, ఎఏఓ, ఈఆర్ఓ స్వర్ణలత, ఏఈలు చంద్రమోహన్, రమేష్, శివ కూమార్, విశ్వసాహితీ సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చిల్పూర్ ఎస్సైని కలిసిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రాజేందర్ మంగళవారం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు భూక్య సరితా నర్సింహ ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

- న్యాయం కోసం గ్రామస్థుల రాస్తారోకో - అధికారులు హామీ

నవతెలంగాణ-దెస్క్

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో కాంట్రాక్టు కట్టరు కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం మండలంలోని వనపర్తి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వంచ మహేందర్‌రెడ్డి అన్ మ్యాడ్ (కట్టరు) (35) ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపడుతుండగా ప్రమాదావశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో షాట్ స్కర్యూట్ గురై పైనుంచి కింద పడి దుర్మరణం చెందారు. దీంతో గ్రామస్థులు భాదిత కుటుంబానికి న్యాయం చేయాలని జనగామ-సూర్యపేట జాతీయ రహదారిపై రాస్తారోకో ఆందోళన చేపట్టారు. విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఇంటికి పెద్ద దిక్కు పోవడంతో రోడ్డున పడిన కుటుంబం...

మహేందర్ రెడ్డి మృతితో తల్లి తండ్రులుకు పెద్ద దిక్కు అయినా తండ్రి వికలాంగుడు, తల్లి ఇటీవలే కాళ్ళ విరివిగా ఆపరేషన్ చేయించారు. భార్య దివ్య చెల్లెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. ఐఎన్‌టియుసి 327 యూనియన్ నాయకులు నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టిఆర్ వికెఎస్ నాయకులు వేణుగోపాల్‌రావు, మహేందర్, ప్రసాద్, 327 నాయకులు నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరోత్తంరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేసవికాలం కావడంతో త్రాగునీరు కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం అమ్మకాలను అరికడుతూ, నియంత్రణకై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఫైర్ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణలో ఉండాలన్నారు. అనంతరం దేవస్థానం ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారిని లక్ష్మి ప్రసన్నను అడిగి తెలుసుకున్నారు. చెత్త చెదారం, ముళ్ళ కంపలను తొలగించాలని, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చలువ పందిళ్లు విరివిగా వేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీఓ డిఎస్ వెంకన్న, తహసీల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీఓ రాములు, ఎక్సైజ్ అధికారి సంతోష్ రెడ్డి, డాక్టర్ రవి రాథోడ్, ఫైర్ అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



16 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కొడకండ్ల

పెద్దవంగర మండలం నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా కొడకండ్ల సమీపంలో 16 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకొని బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు ధారావత్ రాజ్ కుమార్, నవీన్, రాజేందర్‌లపై కేసు నమోదు చేసినట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఉల్లేపల్లి ఆకేరు వాగులో విద్యుత్ షాక్‌తో ఆబోతు వెంకన్న (36) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన సమాచార ప్రకారం ఉల్లేపల్లి శివారు ఆకేరు వాగులో మాలోతు తండా చెందిన కొందరు వ్యక్తులు చాపల కోసమని కరెంట్ వైరు నీళ్లలో వేశారు.వేసిన వారు అక్కడ లేకుండా దూరంగా ఉన్నారు.అదే క్రమంలో తన వ్యవసాయ పొలంకు వెళుతున్న ఆబోతు వెంకన్న చాపల వైరు కనిపించగానే దాన్ని తీద్దామని వెళ్లారు. అప్పటికే కరెంటువైర్ పెట్టి ఉండడంతో రైతు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. రైతు మృతి చెందడంతో కరెంటుతో వలవేసిన దుండగులు అక్కడినుండి పరారయ్యారని తెలిసింది. మృతునికి కుమార్తె, భార్య ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బెల్లంకొండ సుధాకర్ మృతి సీపీఎంకు తీరని లోటు

- నివాళులర్పించిన సీపీఎం నాయకులు



నవతెలంగాణ-దెస్క్

బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో గత 50 సంవత్సరాలు గా ఎర్రజెండా చేత పట్టి తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండి మృతి చెందిన బెల్లంకొండ సుధాకర్ మరణం సీపీఎం పార్టీకి తీరని లోటని సీపీఎం జనగామ జిల్లా మోకు కనకారెడ్డి, సీపీఎం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మృతి చెందిన బెల్లంకొండ సుధాకర్ మృతదేహానికి పార్టీ, ఎర్రజెండాను సీపీఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి కప్పి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు మండల ఇంచార్జి సుంచు విజేందర్ అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి, మల్లారెడ్డిలు మాట్లాడుతూ బెల్లంకొండ సుధాకర్ కుటుంబం నాడు భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన దానిలో సుధాకర్ తండ్రి రామచంద్రయ్య బాటలో కొడుకు సుధాకర్ నడిచాడని సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా చూపిన బాటలో వారి కుటుంబం నడవడం వారి స్ఫూర్తితో మండల ప్రజలు ఉద్యమించాలని వారు తెలిపారు. బెల్లంకొండ సుధాకర్ రైతాంగ ఉద్యమంలో తమ్మడుపల్లి గ్రామంలో పార్టీని నిలబెట్టడంలో గ్రామ శాఖ కార్యదర్శిగా రైతు సంఘం మండల నాయకునిగా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సుధాకర్ కొడుకును కూడా చిన్నప్పటి నుండి ఉద్యమ ఎవైపు నడిపించి ప్రస్తుతం సీపీఎం మండల కార్యదర్శిగా పనిచేస్తున్నాడన్నారు. పూటకో పార్టీ మారుతున్న తరుణంలో పుట్టిన నాటి నుండి ఎర్రజెండాను చేతబట్టి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉంది ఎన్ని నిర్బంధాలు వచ్చినా వాటిని ఎదుర్కొని తుది శ్వాస వరకు ఎర్ర జెండా బాటలో నడిచిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ బెల్లంకొండ సుధాకర్ అన్నారు. ఈ సంతాప సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య రాపర్తి రాజు సిద్దిపేట జిల్లా నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి కొంగరి వెంకట్ మావో, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ బొట్ల శేఖర్, మండల కమిటీ సభ్యులు ఎల్లయ్య రామగాళ్ల అశోక్ అన్నబోయిన శ్రీనివాస్ రవీందర్ రెడ్డి రాజు బొట్ల శ్రావణ్, మనీ దేవదానం మీట్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం విక్రయం పేరిట మోసం..!

- చూపించడం సన్న బియ్యం.. ఇవ్వడం దొడ్డు బియ్యం...
- మండలంలో వెలుగులోకి వస్తున్న ఘటనలు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలో కొందరు గుర్తు తెలియని ఆంధ్ర వ్యక్తులు మొదటసన్న బియ్యం చూపించి దొడ్డు బియ్యం ఇస్తూ ఘరానా మోసానికి పాల్పడుతున్న సంఘటన మంగళవారం మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మరిమిట్ట గ్రామంలో మిట్ట మధ్యాహ్నం ఓవ్యక్తి స్కూటీ వాహనంపై 25 కేజీల బియ్యం బస్తాలను వేసుకొని సన్న బియ్యం అమ్ముతామని చెప్పి ఓ వ్యక్తికి సన్నబియ్యం చూపి తక్కువ ధరకు ఇస్తామని ఆంధ్రా నుండి వచ్చామని లారీ దింపి విక్రయిస్తున్నామని చెప్పడంతో నమ్మినా వ్యక్తి మొదట సన్న బియ్యం చూపడంతో క్వింటాకు 5500 రూపాయలను ఇచ్చి క్వింటా బియ్యాన్ని తీసుకున్నారు. దీంతో నాలుగు బస్తాల బియ్యం అతనికి ఇచ్చి వెళ్లిపోయాడు. తీరా బస్తాలు విప్పి చూడడంతో పనికిరాని బియ్యం దొడ్డు బియ్యం అందులో ప్రత్యక్షం కావడంతో విక్రయించిన వ్యక్తి అవాక్కయ్యాడు. అంతేకాకుండా గత 20 రోజుల క్రితం గూడూరు మండల కేంద్రంలో కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. అయితే వీరంతా ఆంధ్రకు చెందినవారుగా ఆంధ్ర మాట రావడంతో ఆంధ్రా వాళ్లుగా నిర్ధారణయ్యారు. గూడూరు మండలంలో అన్ని గ్రామాలలో ఇలానే చేస్తున్నారా..? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని కొందరు కేటుగాళ్లు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. ఇంత ధైర్యంగా మండలంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం మండలంలో చర్చ జరుగుతుంది. గ్రామాల్లో తిరిగి బియ్యం విక్రయించే వారి వద్ద ఎవరు బియ్యం కొనవద్దని బాధితులు వాపోతున్నారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..?

- పదవి కోసం పార్టీ మారుతున్న చైర్మన్... బెడిసి కొట్టిన వ్యూహం
- కొత్త చైర్మన్‌ను ఎన్నుకునేందుకు పావులు కదుపుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూరు

కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది తొర్రూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ పరిస్థితి. మరో 11 నెలలు పదవి కాలం ఉండగా కాంగ్రెస్ అవిశ్వాసం పెడతారన్న భయంతో ఎలాగైనా పదవిని కాపాడుకోవాలని ఉద్దేశంతో ఆ పార్టీలో చేరడానికి మంగళవారం ముహూర్తం పెట్టాడు. అందుకు సహకరించే వారితో సోమవారం రాత్రి రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పదవ వార్డు కౌన్సిలర్ రేవతి శంకర్, 16వ వార్డు కౌన్సిలర్ మాధవి అనిల్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరడానికి హైదరాబాద్ బయలుదేరినట్లు విశ్వసనీయ సమాచారం. ఉదయం హైదరాబాద్ బయలుదేరిన వీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో తమకు మళ్ళీ తమకు స్థానాలు కల్పించాలని ఒప్పందంతో కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సమాచారమే సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుంది.

బెడిసి కొట్టిన వ్యూహం...

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరో ఇద్దరు టీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న విషయం పసిగట్టిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు చెక్‌పెట్టి కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ వ్యూహాన్ని, తన అనుచరుల పదవి కాంక్షను రాజకీయ అనుభవంతో చిత్తు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.తొర్రూరు మున్సిపాలిటీలో 16 మంది కౌన్సిలర్లకు గాను ఏడవ వార్డు కౌన్సిలర్ అనారోగ్యంతో మృతి చెందాడు. మిగిలిన 15 మంది కౌన్సిలర్లలో టీఆర్ఎస్‌కు 11 మంది, కాంగ్రెస్‌కు ముగ్గురు, బిజెపికి ఒక కౌన్సిలర్ ఉన్నారు. ఓటింగ్‌పెట్టే సమయంలో స్థానిక ఎమ్మెల్యే ఓటు కూడా పరిగణలోకి వస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరబోతున్న నలుగురిని అడ్డుకున్న మాజీ మంత్రికి రేపు ఓటింగ్ పెడితే సహకరిస్తారా..? లేదా..? ఈ నలుగురు టిఆర్ఎస్‌లోనే ఉండి నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌కు మద్దతు తెలిపితే నూతన చైర్మన్ కూడా టిఆర్ఎస్ అభ్యర్థి అవుతాడు. ఈ నలుగురు కాంగ్రెస్‌లో చేరితే టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు పలకకపోతే 11 మంది కౌన్సిలర్లలో ఏడుగురు టిఆర్ఎస్‌కు ఉంటారు. కాంగ్రెస్ బలం పెరుగుతుంది.ఏం జరుగుతుందో వేచి చూడాలని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ అండ్ స్కూల్ పిఈటి రాజేందర్, నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ జాటోత్ వినోద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. బ్లాక్ లెవెల్ స్థాయి నుంచి ఆటల పోటీలు కబడ్డీ, రన్నింగ్, వాలీబాల్ తదితర ఆటల పోటీల్లో తమ ప్రతిభను చాటాలని, చదువుతోపాటు క్రీడలో కూడా విద్యార్థులు చురుకుగా రాణించాలని, జిల్లా, జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని, పిఈటి రాజేందర్ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రూపారాణి, పిఈటి రాజేందర్, మౌంటర్ యశ్వంత్, రమేష్,నెహ్రూ యువ కేంద్రం నేషనల్ వాలంటరీ జాటోత్ వినోద్, తరుణ్, సుమన్, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



పెద్దవంగర ఎంపీపీ పై అవిశ్వాసం



నవతెలంగాణ-పెద్దవంగర

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల ఎంపీపీ (బీఆర్ఎస్) ఈదురు రాజేశ్వరిపై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. ఆరుగురు ఎంపీటీసీలు సంతకాలు చేసి మంగళవారం అవిశ్వాస తీర్మానం పత్రాన్ని తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. మరోఆరు నెలల్లో ఎంపీపీ పదవీ కాలం ముగుస్తుండగా ఎంపీపీపై అవిశ్వాస ఎత్తుగడ మండల వ్యాప్తంగా రాజకీయ చర్చకు తెరలేపింది. కాగా మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలకు గాను బీఆర్ఎస్ 7, కాంగ్రెస్ 1, ఇతరులు 1స్థానం దక్కించుకున్నారు. వీరిలో చిన్నవంగర ఎంపీటీసీ సభ్యులు మెట్టు సౌజన్య కాంగ్రెస్ వీడి, ఎమ్మెల్యే ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరారు.ఇటీవల పెద్దవంగర ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్ వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మిగిలిన 8 మంది ఎంపీటీసీ సభ్యుల్లో ఎంపీపీ కాక ఆరుగురు ఎంపీటీసీలు బొమ్మెరబోయిన కల్పన (అవుతాపురం), బానోత్ విజయ (పోచంపల్లి), ఈరెంటి అనురాధ (గంట్లకుంట), ఎర్ర సబిత (కొరిపల్లి), బానోత్ రవీందర్ నాయక్ (బొమ్మకల్లు), మెట్టు సౌజన్య (చిన్నవంగర) ఎంపీపీపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. వడ్డెకొత్తపల్లి ఎంపీటీసీ సభ్యులు సాయిని ఝాన్సీ అవిశ్వాస తీర్మానానికి దూరంగా ఉన్నారు.ఈసందర్భంగా అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటించిన ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎంపీపీ వ్యవహారాల్లో భర్త జోక్యం, ఆమె ఒంటెద్దు పోకడలపై అసంతృప్తితో ఎంపీపీపై అవిశ్వాసానికి ప్రతిపాదించినట్లు తెలిపారు.

వేసవిలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాలి

- ఎంపీడీవో సిలార్ సాహెబ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వేసవిలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాలని మండలాభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలో ఉన్న వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులతో వేసవికాలంలో ప్రజలకు త్రాగునీరు సమృద్ధిగా అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి గౌస్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడలతో జాతీయ స్థాయి గుర్తింపు : డీఎస్పీ సురేష్



నవతెలంగాణ-తొర్రూరు

క్రీడలతో క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, ప్రభుత్వ రాయితీలు కూడా లభిస్తాయని తొర్రూరు డీఎస్పీ వి.సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ మినీ బ్యాట్మెంటన్ కోర్టులో తొర్రూర్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు. మ్యాచ్ ప్రారంభించిన అనంతరం సురేష్ మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో ప్రతి రోజూ ప్రాక్టీస్ చేసి ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలని, గుర్తింపు తెచ్చుకున్న క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రిజర్వేషన్లు వర్తిస్తుందని, క్రీడాకారులకు సహాయం చేయుటకు పోలీస్ డిపార్ట్మెంట్ ముందు ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ అధ్యక్షులు మడి పెద్ది వెంకన్న, ప్రధాన కార్యదర్శి రవీందర్, స్పోర్ట్స్ ఇన్చార్జి జలకం శివకుమార్, క్రీడాకారులు కేదారి, నట్టే శేఖర్, సుధాకర్, అజయ్, స్వామి, సోమాచారి, శ్రీను, జయప్రకాష్, మహేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

తొలి అక్షరాలు దిద్దింది అంగన్వాడీ బడిలోనే : డాక్టర్ సుచిత్ర



నవతెలంగాణ-మరిపెడ

నేను తొలి అక్షరాలను నేర్చుకున్నది పత్తికుంట తండ అంగన్వాడి బడిలోనే అని ఎంఎంఎస్ డాక్టర్ గూగులోత్ సుచిత్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండలం అబ్బాయి పాలెం సెక్టార్ పరిధిలోని అబ్బాయిపాలెం- పత్తికుంటతండాలో అంగన్వాడీ టీచర్ బెస్త సంపూర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఇదే తండకు చెందిన గూగులోత్ వెంకన్న లక్ష్మిల కుమార్తె డాక్టర్ గుగులోతు సుచిత్ర అంగన్వాడి బడిలోని తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించి, తాను బిఎఎంఎస్ పూర్తి చేసుకొని డాక్టర్ వృత్తిలో ఉన్నందుకు చాలా గౌరవంగా ఉందని తెలిపారు. నాతొలి గురువు అంగన్వాడి టీచర్ బెస్త సంపూర్ణ కావడం నా అదృష్టమని డాక్టర్ సుచిత్ర పేర్కొన్నారు. నా జీవితంలో నేను ఈ స్థాయికి రావడానికి నా భవిష్యత్తును తీర్చిదిద్దిన అంగన్వాడి టీచర్ సంపూర్ణకు జీవిత కాలం రుణపడి ఉంటానన్నారు. అనంతరం తనకు తొలి అక్షరాలు దిద్దిన గురువు బెస్త సంపూర్ణను డాక్టర్ సుచిత్ర ఆమెను శాలువతో ఘనంగాసన్మానించింది. తదనంతరం తనశిష్యురాలుగా అక్షరాలు నేర్చుకుని డాక్టర్‌గా రాణించినందుకు సంతోషంగా ఉందని అంగన్వాడి టీచర్ సంపూర్ణ తెలిపారు. అనంతరం మహిళా హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సంపూర్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, అంగన్వాడిలు పాల్గొన్నారు.

బోడ తండాలో...

మండలంలోని అబ్బాయిపాలెంగ్రామం బోడతండ అంగన్వాడి సెంటర్‌లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు ప్రభుత్వాలు కల్పించిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ మద్దోజ్ కృష్ణ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయామ్మ వీరమ్మ, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.



'గోపా' సేవలు అభినందనీయం

- గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, హరిపిరాల హెచ్ఎం బి.వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గోపా సేవలు అభినందనీయమని జిల్లా గోపా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, హరిపిరాల ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు అన్నారు. తొర్రూరు డివిజన్ గోపా అధ్యక్షులు వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఆర్థిక సహకారంతో తొర్రూరు మండల గోపా అధ్యక్షుడు రాయిపెల్లి యాకయ్య ఆధ్వర్యంలో హరిపిరాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బివి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దాత తాళ్లపల్లి రమేష్ గౌడ్ ముఖ్య అతిథి కుర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అందరూ మంచి గ్రేడ్‌తో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. అనంతరం వెన్నెముక విరిగి బాధతో ఉన్న గోపా మండలాధ్యక్షుడు యాకయ్య తండ్రి రాయిపెల్లి ఎల్లగౌడ్‌ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి కుమార్ గౌడ్, కర్కాల హెచ్ఎం పులి ముత్తిలింగం గౌడ్, ఉపాధ్యాయులు మిట్టకోల రవి, సుధాకరాచారి, నిమ్మల రవి, మధుకర్, రాజేశ్వర్ కుమార్, సంపత్, శంకర్, చంద్ర ప్రకాష్, సతీష్, విజయలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహావిష్కరణ, మహిళా సదస్సులను విజయవంతం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత



నవతెలంగాణ-మహబూబాబాద్

టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చ్ 10న నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ-మహిళా సదస్సు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కవిత కోరారు. మంగళవారం మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో బాలికోన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ సోషల్ వెల్ఫేర్ ఫార్మసీ కళాశాల పాఠశాల, సోషల్ వెల్ఫేర్ కళాశాల తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ శతాబ్దన్నర కాలానికి ముందే విద్య అందరిదీ అని నమ్మి అందరికీ విద్యను పంచడానికి ఎన్నో అవరోధాలను, దాడులను ఎదుర్కొన్న ధీరవనిత అని కొనియాడారు. విగ్రహావిష్కరణ సభ-మహిళా సదస్సులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్, ఏ.సువర్ణ, మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్, నాయకులు కె.గిరిజ, జి.అనిత, ఎం.కవిత, పి.హరిణి, వై.యాకయ్య, ఏ.బాబురావు, దబ్బ నరేష్ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ బిల్లులను అందజేసిన ఎంపీటీసీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అమీనాపురం గ్రామంలో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఎస్సీ కాలనీలో జీరో బిల్లును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల కోసం పనిచేసే పార్టీ, అధికారం చేపట్టిన రెండు నెలలలోపే మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పెంచడం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకాలను ప్రారంభించడం జరిగింది. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అంబటి లక్ష్మి, దామర కొండ ప్రవీణ్ కుమార్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల నేతాజీ, సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, జన్ను శ్రీనివాస్, కుక్కమూడి సురేష్, మడుపు శ్రీనివాస్, ఎర్రం శెట్టి అశోక్, భోగం రమ, అల్లరి ఎల్లయ్య, కొనకటి మహేందర్, కొడారి నాగేంద్రబాబు పాల్గొన్నారు.



గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ

- విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ వార్డు కార్యాలయల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ చేయాలని, ప్రజాపాలన సాఫ్ట్‌వేర్ పని తీరుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అర్హులైన లబ్ధిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాలు అందించాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్‌లో వివరాల నమోదుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌లి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, తెల్లరేషన్, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందన్నారు. గృహ జ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకొని దరఖాస్తుదారులు, నూతన ప్రజాపాలన దరఖాస్తుల సైతం ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలతో ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి అర్హులు వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లాలోని తహశీల్దార్స్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులతో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలలో ఏదైనా తప్పులు ఉన్నచో రేషన్, ఆధార్, విద్యుత్ బిల్, గ్యాస్ పాస్ బుక్, ద్వారా పైన పేర్కొనబడిన కేంద్రాలలో సరి చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, డీఆర్డిఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిప్యూటీ సీఈవో నర్మద, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

- ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా వినతి పత్రం



నవతెలంగాణ-మహబూబాబాద్

అర్హులైన పేదలందరికీ 508 జీవో ప్రకారం వెంటనే పట్టాలి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్ బాగవాన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో 22వ వార్డు మాణిక్యనగర్, టిబి నగర్ నాలుగో వార్డ్ నున్న నారాయణ నగర్, జ్యోతిబసు నగర్ కాలనీలలో గత ప్రభుత్వంలో 58 జీవోలో ఆన్లైన్ చేసుకున్నారు. అధికారులు సర్వేలు నిర్వహించి అర్హులను గుర్తించారు. సంవత్సరం గడుస్తున్నా అధికారులు ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. ఆయా కాలనీలలో పట్టాలు ఇంటి నంబర్లు లేక పిల్లల చదువులకు సర్టిఫికెట్ల కోసం ప్రూఫ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ నాయకులు హేమనాయక్, తజ్జు, షేర్ల శ్రీనివాస్, ఉపేంద్ర, అనిత, కళావతి, రెహానా, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాలు

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో రాజకీయా లబ్ధి కోసమే ప్రతిపక్ష పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా మిత్రుల సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సోషల్ మీడియా సమావేశానికి వచ్చిన మిత్రులకు నమస్కారాలు, మీరంతా యశస్విని ఝాన్సిరెడ్డి కుటుంబసభ్యులేనని, సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఆవిర్భవించిందని వారు పేర్కొన్నారు. మరో రెండు మూడు నెలలు పార్టీ ఎన్నికలకోసం కష్టపడండి, రాబోయే ఐదు సంవత్సరాలు మీకోసం మేము కష్టపడుతాం, ఇపుడున్న పరిస్థితుల్లో ఎన్నిక ఏదైనా గెలుపు హస్తం పార్టీదేనని వారు ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధికోసమే ప్రతిపక్ష పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా సమాధానం ఇవ్వాలని పిలుపు నిచ్చారు. మీకు అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో మన సోషల్ మీడియా చాలా వీక్‌గా ఉందని ప్రచారం జరుగుతుందని, దానిని తిప్పికొట్టాలని, ప్రతిరోజు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విధంగా పని చేయాలన్నారు. పార్టీ పటిష్ఠత కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని ఎవరు అధైర్యపడొద్దు అండగా మేము ఉంటామని తెలిపారు. పార్టీలో చేరాలని చాలా మంది చూస్తున్నారు... ఎవరు పార్టీలోకి వచ్చిన మీ గుర్తింపు మీకే ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, ప్రధాన ఎజెండాగా సిఎం రేవంత్ రెడ్డి ముందుకువెళ్తున్నారని,అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే కమిటీల నియామకం జరుగుతుందన్నారు. పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ విభాగాల మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎస్పీ చరణ్ పూజలు

నవతెలంగాణ-మరిపెడ

ప్రముఖ సినీగాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం తనయుడు ఎస్పీ చరణ్ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. మంగళవారం కొరివి వీరన్న సన్నిధిలో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారిని ఘనంగా స్వాగతించారు. ఎస్పీ చరణ్ వెంట తన ప్రాణ మిత్రుడు ఐబి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కొండ బిక్షానికి జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వెంకట్రాంపురం గ్రామ శాఖ సభ్యురాలు పిఓడబ్ల్యు మండల కమిటీ సభ్యురాలు కొండ సాయమ్మ భర్త కొండా బిక్షం గుండెనొప్పితో మృతి చెందారు. మంగళవారం బిక్షం మరణం పట్ల సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, గుగులోత్ సక్రు, యాస వెంకటనారాయణ,ఎస్కేబాబు, చింత వెంకన్న, ఆలకుంట్ల సాయిలు, ఊడుగుల లింగయ్య, తోకల వెంకన్న, రామచంద్ర మురళి, వల్లాల బిక్షం, నందగిరి సత్యం, వల్లాల మధులు బిక్షం మృతదేహంపై అరుణ పతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు.



అక్రమ మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్ : ఆర్ఐ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అక్రమంగా ఏలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మండల రెవెన్యూ అధికారి రాహుల్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వెలికట్ట గ్రామ శివారు 58 సర్వే నెంబర్‌లోని వ్యవసాయ భూములు, కాలువల మట్టిని అక్రమంగా తరలిస్తున్నరనే సమాచారం మేరకు ట్రాక్టర్లలో తరలిస్తున్న అక్రమ మట్టి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామని రాహుల్ తెలిపారు. అక్రమార్కులు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సంర్భంగా ఆర్ఐ రాహుల్ హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో భవనాల నిర్మాణం కోసం మట్టిని తరలిస్తూ వేల రూపాయలను పోగు చేసుకుంటున్నారు. సొమ్మొకరిది సోకు ఒకరిది అన్న చందంగా ఎవరి అనుమతులు పొందకుండానే ఇష్టానుసారంగా జేసీబీలతో మట్టిని తవ్వి మనీ చేసుకుంటూ కొంత మంది అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారని, బాధిత రైతులు మాత్రం భూమిని నమ్ముకుని కాయ కష్టం చేసుకుంటూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, రైతుల పొట్టను కొట్టి పట్ట పగలు ఎవరికి తెలియకుండానే మట్టిని తొవ్వకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-బయ్యారం

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి. కోటేశ్వరరావు, మండల వెంకన్న, నాయకులు ఆవునూరి మధు, రాజేంద్రప్రసాద్, వెంకట్రాంరెడ్డి, వై.ప్రకాష్, కాసిం తదితరులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండలంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యాసారపు వెంకటనారాయణ, కార్యదర్శి జి.సక్రు, జిల్లా నాయకులు చింత వెంకన్న, తోకల వెంకన్న, మండల నాయకులు రామచంద్రుల మురళి, వల్లాల భిక్షం, నందగిరి సత్యం పాల్గొన్నారు.

మహిళా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బయ్యారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద్భంగా ఈనెల 7న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోయే మహిళా ప్రదర్శన సదస్సును జయప్రదం చేయాలని మంగళవారం మండలంలోని సుద్దరేవు గ్రామంలో దనసరి కుమారి తదితర మహిళా నాయకురాళ్ల ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సదస్సులో పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్యక్క ప్రధాన వక్తగా మాట్లాడతారని కావున పెద్ద సంఖ్యలో మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

- తొర్రూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ హైమవతి



నవతెలంగాణ-పెద్దవంగర

మహిళా రక్షణ చట్టాలపై మహిళలందరికీ పూర్తి అవగాహన అవసరమని తొర్రూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ హైమవతి, ఎంఎల్‌హెచ్‌పీ హరిప్రియ అన్నారు.మంగళవారం గంట్లకుంట గ్రామంలోనిఅంగన్వాడీ కేంద్రంలో మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భ్రూణ హత్యలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆడ, మగ సంతానం ఇద్దరిని సమానంగా చూసినప్పుడే సమాజంలో మహిళల పట్ల చులకన భావన పోతుందన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, మహిళలు వాటిని వినియోగించుకుని సమాజంలో నిర్భయంగా తిరగాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కవిత రెడ్డి, ఏఎన్ఎం సుంకరి ఈశ్వరి, అంగన్వాడీ టీచర్స్ స్వరూప, ఇందిరా, ఆశ కార్యకర్త శోభారాణి, అంగన్వాడీ సిబ్బంది బుచ్చమ్మ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-గార్ల

ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో ఈ నెల 4 నుండి 16 వరకు జెఎఫ్‌సియం జిల్లా కోర్టులో జరిగే నేషనల్ లోక్ అదాలత్‌ను వివిధ కేసులు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని గార్ల-బయ్యారం సీఐ బి.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, దొంగతనాలు తదితర కేసులను లోక్‌ఆదాలత్‌లో రాజీ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కేసుల రాజీ పడేందుకు ఫిర్యాదు దారుడు, నేరస్తులు తమ ఆధార్ కార్డు తీసుకుని జిల్లా కోర్టులో హాజరు కావాలని సూచించారు.

వలస కూలీల చిన్నారులకు పోలియో చుక్కలు



నవతెలంగాణ-గార్ల

0-5 ఏండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వ నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. జాతీయ పోలియో చుక్కల దినోత్సవం సందర్భంగా మండలానికి జీవనోపాధి కోసం వివిధ కూలీ పనుల నిమిత్తం వలస వచ్చిన కూలీల చిన్నారులకు మంగళవారం క్షేత్రస్థాయిలో వెళ్ళి పోలియో చుక్కలు వేశారు. రాష్ట్రాలు, జిల్లాలు వేరైనప్పటికి ఎన్ని పనులు ఉన్న వైద్య సిబ్బంది వద్దకు వెళ్ళి తమ చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించడం మరచిపోవద్దని, ఇది మీపిల్లల బంగారు భవిష్యత్‌కు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు.

పెండింగ్ ట్రై కార్ రుణాలను చెల్లించాలి : హరి



నవతెలంగాణ-గార్ల

గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే విడుదల చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ రుణాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో మంగమ్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020-21 సంవత్సరాల నుండి ఇప్పటి వరకుఐటీడీఏ నిధుల ద్వారా ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తూ మండల వ్యాప్తంగా 160 మందిని ఎంపిక చేయడం జరిగిందని ఇంతవరకు నిధులు మంజూరు కాలేదని, ఇతర మండలాలలో లబ్ధి దారులకు ఇవ్వడం జరిగిందన్నారు. కాని మండల అధికారుల నిర్లక్ష్యం వలన 160 మంది గిరిజనులకు ఇప్పటికీ నిధులు మంజూరి కాలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేయాలని లేనియెడల లబ్ధిదారులను ఏకంచేసి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు మాలోత్ శాంతి కుమార్, నాయకులు భూక్య ఫుల్ సింగ్, లబ్ధిదారులు జాటోత్ మంగీలాల్, సూనావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు తరలించాలి : వెంకన్న

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని కున్యాతండాగుట్టవద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును మరో చోటికి మార్చాలని, తండా వాసులకు ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా కోరినట్లు మరిపెడ కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న తెలిపారు.ఈమేరకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అభ్యర్థన లేఖను మంగళవారం జిల్లా కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న మాట్లాడుతూ కున్యతండా సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు తండాకు ఆనుకుని ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దుర్గంధం, పొగతో ప్రజలు శ్వాసకోస ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2019లో నిర్మించిన డంప్‌యార్డు మొత్తం మున్సిపాలిటీలో సేకరించిన వ్యర్థాలన్నింటినీ ఇక్కడే వేయడంతో కున్యాతండా వాసులు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. దీంతో డంపుయార్డును తరలించాలని కున్యాతండా వాసులు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను కోరగా ఈ విషయమై స్పందించిన ఆయన డంప్‌యార్డును మరోచోటికి మార్చటం కోసం కలెక్టర్‌కు అభ్యర్థన పత్రం ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నట్లు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ రవి, బానోత్ నరేష్, బానోత్ రాజ్ కుమార్, బానోత్ రవి, బానోత్ లింబా, బానోత్ దస్రా, బానోత్ ఆలూ, బానోత్ ప్రసాద్‌లు ఉన్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయం

గూడూరు :మండలంలోని ఓ గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధికి మండల కేంద్రంలోని ఓమెడికల్ షాప్ యజమాని డాక్టర్ డిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇవ్వడంతో రియాక్షన్ అయి శరీరంపై ఎలర్జీ రావడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించినట్లు తెలిసింది. విషయం బయటకి పొక్కకుండా మెడికల్ షాప్ యజమాని ముందస్తు జాగ్రత్త పడ్డట్టు తెలిసింది. మెడికల్ యజమాని సంఘటన జరగడంతో షాపు మూసివేసి వెళ్లిపోవడం గమనార్హం.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-వెంకటాపురం



శాంతి పద్ధతులపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో పోలీసులు కేంద్ర బలగాలతో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శివాలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు ర్యాలీగా స్థానిక అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పక్షాలు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏజెన్సీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలు విఘాతం కలగకుండా నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఆర్ అశోక్, కొప్పుల రఘుపతి రావు, సీఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మనస్థాపం చెంది మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-వెంకటాపురం



భర్త మద్యానికి బానిసై, ఇంటి బాధ్యతలు విస్మరించాడని మనస్థాపానికి గురైన వివాహిత పురుగుల మందు తాగి మతి చెందిన సంఘటన మండల పరిధి విజయపురి కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై ఆర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... విజయపూర్ కాలనీకి చెందిన పోచమ్మ (27) భర్త శ్రీశైలం కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. దాంతో మనస్థాపానికి గురైన పోచమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఎదిర ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలిస్తుండగా మతి చెందింది. మతురాలి తండ్రి ముత్యాలరావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు : ఎమ్మెల్యే జీఎస్సార్







నాయకులు కట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని 24 ,25 వార్డులలో లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పథకం కింద గ్యాస్ సిలండర్లు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం, ఆరోగ్యశ్రీ పెంపు ,సబ్సిడీపై గ్యాస్, ఉచిత 200 యూనిట్ల విద్యుత్ ,ఇచ్చిన హామీల్లో కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల లోనే కాకుండా నియోజకవర్గంలో భూపాలపల్లి పట్టణంలో భూకబ్జాలు, అక్రమ వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్ఓ నర్సింగారావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్లు సిరుప అనిల్, సజ్జనపు స్వామి, ముంజాల రవీందర్ గౌడ్, దాట్ల శ్రీనివాస్, ఉడుత సరోజన నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, ఉడుత మహేందర్, సంతోష్, వెంకీయాదవ్, రంజిత్ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

గణపురం : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కావటి రజిత రవీందర్ అధ్యక్షతన 90మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు దోహదపడతాయన్నారు. అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ అశోక్, తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, ఎంపీటీసీలు సుధర్మ మలహలరావు మోటపోతుల శివశంకర్‌గౌడ్, కో ఆప్షన్ చోటేమియా, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్,

ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం

మొగుళ్ళపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 28మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. 200 యూనిట్ ఉచిత విద్యుత్ జీరో బిల్లును తెల్ల రేషన్ కార్డు కలిగిన విద్యుత్ వినియోగదారులకు అందజేశారు. నియోజకవర్గంలో ఇటీవలే వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లను త్వరలో రెన్యువల్ చేయించనున్నట్లు తెలిపారు. అవినీతిపరులకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదన్నారు. ఇసుక దొంగలు, రేషన్ బియ్యం దొంగలు ఉన్నా ఎవరిని క్షమించేది లేదన్నారు. నియోజకవర్గంలో అవినీతికి ఎవరైనా పాల్పడినట్లు తెలిస్తే తన దష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునిత, తహసీల్దార్ సునిత, ఎంపీడీఓ జయశ్రీ, జెడ్పీటీసీ సదయ్య, విద్యుత్ ఏడీ శ్రీనివాస్, ఏఈ ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు మధు వంశీ, అప్పం కిషన్, లింగారావు,రాజు, రాము, రఫీ, సుదర్శన్‌గౌడ్, బక్కిరెడ్డి, పున్నం చందర్ రావ్, వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రేగొండ : గ్రామాల అభివద్ధే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని రావులపల్లి గ్రామంలో ఉపాధి హామీ చట్టం కింద మంజూరైన సుమారు రూ.5 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, గాంధీనగర్, విజ్జయ్యపల్లిలో గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు ఒక్కో భవన నిర్మాణానికి రూ.20 లక్షలతో శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృ చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు. ఎంపీపీ లక్ష్మీ రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, ఎంపీటీసీలు దుగ్యాల సునీత రాజేశ్వరరావు, గంట గోపాల్, నాయకులు మేకల బిక్షపతి కొలెపాక సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం రామప్ప దేవాలయంలో ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించి ఆమె మాట్లాడారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయని అన్నారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఆలయ ప్రాంగణంలో తాగునీరు, వైద్య ఆరోగ్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి సందర్శకులకు హనుమకొండ, ములుగు,పరకాల కేంద్రాల నుండి రామప్ప దేవాలయం వరకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

'అర్హులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ - ములుగు

అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయాల్లో, మున్సిపాలిటీల్లో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేశామని, ఇప్పటికే ప్రభుత్వం రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా తప్పులను సవరించుకోవచ్చన్నారు. ప్రజాపాలన సేవల కేంద్రాలలో నూతన దరఖాస్తులను స్వీకరించడం లేదని ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మకూడదని అన్నారు. లబ్ధిదారుల వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై అవగాహన తప్పనిసరి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

భూ సమస్యలపై తహసీల్దార్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశపు హాలులో ధరణి, సిఎం ప్రజావాణి, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధరణి భూ సమస్యల పరిష్కారంలో ఫైళ్ల నిర్వాహణలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పెండింగ్ ధరణి ఫైల్స్ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత సమయంలోగా ధరణి దరఖాస్తులు పరిష్కరించాలని చెప్పారు. అనంతరం గన్‌పూర్ తహసీల్దార్ మురళీధర్‌కు షోకాజ్ జారీ చేయాలని చెప్పారు. సీఎం ప్రజావాణి నుండి మన జిల్లాకు 64 దరఖాస్తులు రాగా వాటిలో 6 పరిష్కరించామని, మిగిలిన 58 ఫిర్యాదులు రానున్న సోమవారం వరకు పరిష్కరించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదికలు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. ఏదేని పోలింగ్ కేంద్రంలో సమస్య ఉంటే తన దష్టికి తీసుకొస్తే చర్యలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్, అన్ని మండలాలు తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరిట దోపిడీని అరికట్టాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-భూపాలపల్లి

కాంట్రాక్టు ఉద్యోగాల పేరిట చేస్తున్న దోపిడీని అరికట్టాలని ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆతుకూరి శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలోని కాంటాక్ట్ సంస్థలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు.. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు వంద పడకల ఆసుపత్రి ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయంటూ పలు కాంట్రాక్టు సంస్థలు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్షర ఏజెన్సీ ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయంటూ ఆరు నెలల క్రితం 16 మంది సెక్యూరిటీ, స్వీపర్‌లను తీసుకోవడం జరిగిందన్నారు. ఒక్క స్వీపర్ నుండి రూ.80,000, సెక్యూరిటీ గార్డ్ నుండి రూ.1,50,000 వసూలు చేసినట్టు చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏజెన్సీలు దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకునే వారు లేరని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన లు చేపడతామని హెచ్చరించారు.

'గౌతమ్ రెడ్డి' జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కుమారుడు గండ్ర గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టూ వీలర్ మెకానిక్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కట్ల పూర్ణ చందర్,అధ్యక్షుడు గెద్దాడ రాము హాజరై కేక్ కట్ చేశారు.

మోడీ రైతు వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రధాని నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో కమిటీ సభ్యుడు గుండు రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడారు. ముందుగా ఇటీవల రైతు పోరాటంలో మరణించిన చరణ్ సింగ్, గుండె పోటుతో మరణించిన ఐదుగురికి సంతాపం తెలిపారు. అనంతరం పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేయగా 750 మంది మరణించారని, దీంతో ప్రధాని మోడి వారి డిమాండ్లు నెరవేరుస్తానని, మద్దతు ధర చట్టం తెస్తానని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. దీంతో పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టగా రైతులను ఢిల్లీకి చేరకుండా భారీ ఎత్తున బలగాలని మోహరించి ఇనుపకంచెలు వేసి రోడ్లపై మేకులు నాటి రైతులపై నీటి ఫిరంగులు రబ్బర్ బుల్లెట్ల తో రైతులపై యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. స్వామినాదన్ కమిషన్ సిఫారసు ప్రకారం రైతులకు మద్దతుధర చట్టం తేవాలని అన్నారు. రైతులపై నిర్బంధం ఆపాలని, పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మొత్తం రైతులు సాగు నీటి సమస్య ఎదుర్కొంటున్నారని, గోదావరి నీటిని విడుదల చేసి రైతుల ఆదుకోవాలని అన్నారు. లక్నవరం చెరువుకు వెంటనే గోదావరి నీళ్ల మళ్లించాలని అన్నారు. వాజేడు లోని మోడికుంట, గుండ్ల వాగు ప్రాజెక్టులు సత్వరమే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాష ,సామ చంద్రారెడ్డి, తీగల ఆదిరెడ్డి, కాపకోటేశ్వరరావు, వడకాపురం సారయ్య, తోలే ముత్తయ్య, మంచాల రామారావు, సురేష్, ఓకే నాగేశ్వరరావు, కడ రరినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాన హక్కుల కోసం ఉద్యమించాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల





నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళా సమాన హక్కుల కోసం అందరూ ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సంఘాల సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యంగా ఒకే వేదికపై అంతర్జాతీయ పోరాట స్ఫూర్తిని తెలియజేయడం అభినందనీయం అన్నారు. మహిళలు సామాజిక. ఆర్థిక, రాజకీయ రంగాల్లో వారి పాత్ర నిర్వహించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. 1910 లో మహిళలకు 8 గంటల పని దినం డిమాండ్‌తో చేసిన పోరాటంలో 157 మందిని హతమర్చారన్నారు. అయినా ప్రభుత్వం మెడలు వంచి మహిళలు వారి హక్కులను సాధించుకున్నారని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం మహిళలపై అణచివేతను తీవ్రతరం చేసిందని ఆరోపించారు. ఉత్తర ప్రదేశ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అకృత్యాలు నిత్య కృత్యం అయ్యాయన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రధాని మోడీ ఎందుకు పెదవి విప్పట్లేదని మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. సీఐటీయూ నాయకులు బందు సాయిలు మాట్లాడుతూ... బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. శ్రామిక మహిళలను కార్మిక రికార్డుల్లో నుంచి రెండు కోట్ల మందిని తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు ఇప్పటికైనా శ్రామిక మహిళలందరికీ సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి సంగం ప్రీతి, డీవైఎఫ్ఐ కో కన్వీనర్ కవిత, సీఐటీయూ నాయకులు రమేష్, వికలాంగుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, కేవీపీఎస్ నాయకులు శ్రీధర్ రజిత, రజిని, ఉషారాణి స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- గైర్హాజరైన ఎక్సైజ్ శాఖ అధికారులపై జెడ్పీ చైర్ పర్సన్ ఆగ్రహం



నవతెలంగాణ - ములుగు

బ్రూణ హత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. మంగళవారం ములుగు జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రగతి నివేదికలు ప్రవేశపెట్టారు. వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి, ఏడజర్లపల్లి గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఏటూర్ నాగారంలో మహిళల కోసం కుటుంబ నియంత్రణ శిబిరాలు ఏర్పాటు చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చూడాలని, మిషన్ భగీరథ పనులలో భాగంగా పాడైన రోడ్లకు మరమ్మతు చేయాలన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. యాసంగి రైతు బంధు విషయంలో రైతుల సమస్యలు పరిష్కరించి రైతు బీమా అమలులో జాప్యంను నివారించాలన్నారు. వరికి మద్దతు ధర అందించాలని సభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. విద్యా శాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. స్థానిక సంస్థలకి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రావాల్సిన ఇసుక సీనరేజీ నిధులు స్థానిక సంస్థల ఖాతాలో కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తున్నారని, మినరల్ సీనరేజీ నిధులు జెడ్పీ ఖాతాలో జమ అయ్యేలా చూడాలని కోరారు. ఇసుక రీచుల నిర్వహణలో స్థానిక సొసైటీల పాత్ర లేకుండా కాంట్రాక్టర్స్ ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని, వారి ఆగడాలని అరికట్టి గిరిజనులకు న్యాయం చేయాలని సూచించారు. మేడారం పనులలో నాణ్యతకి తిలోదకాలు ఇచ్చారని, నాసిరకం పనులు చేపట్టారని అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంత ప్రజల అవసరాలని దష్టిలో ఉంచుకోవాలని అన్నారు. అవంతారాలను అధిగమించి రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. పలు శాఖల అధికారులు ఎజెండా నోట్స్ జెడ్పి కార్యాలయానికి ముందస్తుగా అందజేయకపోవడంతో సమగ్ర సమీక్ష చేయలేక పోతున్నామని వివరించారు. జెడ్పీ సమావేశాలకి జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణతో హాజరు కావాలని అన్నారు. గత సమావేశాల్లో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కరించినట్టు నివేదికలు వెంట తీసుకురావాలని సూచించారు. ముందస్తు అనుమతి పొందకుండా గైర్హాజరైన ఎక్సైజ్ శాఖ అధికారులపై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు గై రుద్రమాదేవి, తుమ్మల హరిబాబు, నామ కరంచంద్ గాంధీ, తల్లాడి పుష్పలత, పాయం రమణ, జెడ్పీ కో-ఆప్షన్ వాలియాబీ, రియాజ్ మీర్జా, ఎంపీపీలు సూడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రజిత, జనగం సమ్మక్క, జెడ్పీ డిప్యూటీ సీఈఓ రమాదేవి, డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చంద్ర, విద్య శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, పంచాయత్‌రాజ్ ఇంజినీర్ అజయ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ అధికారి వెంకటేశం, జాతీయ రహదారులశాఖ డీ ఈఈ. విద్యుత్‌శాఖ నాగేశ్వర్ రావు, స్త్రీ శిశువికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనిన్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రవి, జిల్లా ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు పాల్గొన్నారు.

మహిళలతోనే మంచి సమాజ అభివృద్ధి సాధ్యం

- ములుగు జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి బి సంజీవ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళలతోనే ఒక మంచి సమాజం అభివద్ధి సాధ్యమని ములుగు జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి బి సంజీవ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-4 లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బి సంజీవ హాజరై మాట్లాడారు. కుటుంబ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకుంటూ సమాజ స్థాపనకు మహిళలు విశేషంగా కషి చేస్తున్నారని అన్నారు. నేడు అన్ని రంగాల్లో ప్రథమ స్థానాల్లో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం ఇరువురు మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు టి పద్మారాణి, ఎస్ చంద్రమ్మ, కె పద్మావతి, సరితతోపాటు ఆయా వేముల సామ్రాజ్యం, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధిలో ముందుంచాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నూతన మండల పరిషత్ అధికారి జవహర్ రెడ్డి మండలాన్ని అభివద్ధి పథంలో ముందుకు నడిపించాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జవహర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసార్ల రాంబాబు, చల్వాయి గ్రామ కమిటీ కార్యదర్శి కందాల వెంకన్న, సీనియర్ నాయకులు చుక్క కొమురయ్య, మండల కమిటీ మహిళా నాయకురాలు గోపిదాస్ వజ్రమ్మ, ఎండీ మజిత, ఎండీ సజనా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

కేటీపీపీ అధికారుల పరామర్శ

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమారస్వామి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధ పడుతూ మృతిచెందాడు. కాగా మృతుడు చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ లో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కుమారస్వామి మృతి విషయం తెలుసు కొని పవర్ ప్లాంట్ అధికారులు మంగళ వారం మృతుడికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. నిరు పేద కుటుంబమని తమని ఆదుకో వాలని కుటుంబ సభ్యులు కెటిపిపి అధికా రులను వేడుకున్నారు. బాధిత కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (జెన్కో)అధికారులు డీఈ మహేష్,ఏడి సంతోష్ కుమార్,నరేష్, ఏఈలు, ఆర్టిజన్ కార్మికులు, కేటీపిపి సిబ్బంది, మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ మోలుగురి రాజు, వీరమల్ల వీరారెడ్డి, కుచన రవి తదితరులు పాల్గొన్నారు.

7న సమావేశం ..
విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 7న వరంగల్ లో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ప్రజాసంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గాజుల భిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ కుమార్ కోరారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలి పారు. వర్గీకరణ అంశం చివరి ఘట్టంలో ఉందని, వర్గీకరణ అనేది మాదిగ ల చిర కాల కోరిక అని , మంద కృష్ణమాదిగ తోనే వర్గీకరణ సాధ్యం అవుతుందని తెలిపారు. త్వరలో వర్గీకరణ జరిగి ఎస్సీ ఉపకులాలు ఫలితాల్ని అనుభవించ బోతున్నారని, ఈ చివరి ఘట్టంలోనే మాదిగల అందరూ ఐక్యత చాటుకో వాలని కోరారు. వరంగల్ లో జరిగే ఈ సమావేశానికి మందకృష్ణ హాజరవుతున్నారని, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు దోర్నాల రాజేందర్, మంద తిరుపతి , దోర్నాల భరత్, అనిల్, సురేష్ తదతరులు పాల్గొన్నారు.

జనజీవనం లోకి రావాలి

కన్న వాళ్లతో కలిసి ప్రశాంతంగా జీవించాలి : సీఐ వి శంకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మావోయిస్టులు వనం వీడి జనంలోకి రావాలని, కన్నవాళ్లతో కలిసి ప్రశాంతంగా జీవించాలని పస్రా సీఐ వి శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవాలని తెలియజేసే గోడపత్రికలను ఎస్ఐ ఎస్‌కె మస్తాన్, సిబ్బందితో కలిసి అంటించి ప్రజలతో మాట్లాడారు. మావోయిస్టు లు తమ హింస సిద్ధాంతాలు వదిలేసి వనం వీడి జనం లోకి వచ్చి తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు అందరూ జనజీ వన స్రవంతిలో రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు పోలీసులు ప్రభుత్వం తరపున సరైన సహాయం అందిస్తామని తెలిపారు.

మహాశివరాత్రి వేడుకకు ముస్తాబవుతున్న రామప్ప దేవాలయం

ఈనెల 8 నుండి 10 వరకు ఉత్సవాలు
ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నాం
ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రామప్ప ఆలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతోంది. ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ నవతెలంగాణకు వివరిం చారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని



పెద్ద ఎత్తున ప్రజలు రామప్ప తరలిరానున్న నేపథ్యం లో దేవాదాయ ధర్మాదాయశాఖ తరపున చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. సందర్భకులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ తరపున అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే శివ కళ్యాణ ఆహ్వాన పత్రికలను పలువురు ప్రముఖులకు అందజే సినట్టు వివరించారు. ప్రజా ప్రతినిధులు, దేవదాయ శాఖ అధికారులు, పోలీస్‌శాఖ సమిష్టి కృషితో శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నా మని వివరించారు. ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తు న్నామని, వీఐపీ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశామని, తాగునీటి సౌకర్యం, అన్ని వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. మహా శివరాత్రి వేడుకల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ములుగు డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ - ములుగు



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవాలని యువతకు ములుగు డీఎస్పీ రవీందర్ సూచించారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్‌తో కలిసి డీఎస్పీ రవీందర్ హాజరై మా ట్లాడారు. యువత మత్తు పదార్థాలు, గంజాయి, గుట్కా వాటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు దారిలోకి వెళ్లకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకొని భవి ష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అవకాశాలను ఉపయోగించుకొని మెరుగైన జీవనం పొందాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, తదిత రులు పాల్గొన్నారు.

ఐజేయు డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ డైరీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో ఐజేయు డైరీని ఎమ్మెల్యే ఆవిష్క రించారు. అ నంతరం భూపాలపల్లి ఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పదిగుంటల అనువైన స్థలంతో పాటు నిధులు కేటాయించాలని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తానే స్వయంగా ప్రెస్ క్లబ్ నిర్మా ణానికి స్థలంతో పాటు నిధులు మంజూరు చేసి అన్ని అంగులతో కూడిన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింద న్నారు. జిల్లాలోని 11 మండలాల్లో పనిచేస్తున్న జర్నలి స్టులు స్వచ్ఛందంగా ఇంటి స్థలాలు రాని వారు వారి పేర్లను అందిస్తే స్థలాలు మంజూరు చేసే దిశగా ప్రయ త్నం చేస్తానని అన్నారు. ప్రెస్ క్లబ్ భవనం పూర్తి నిర్మా ణాన్ని చేపడతాన ఇళ్ల స్థలాలు లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పడం పట్ల జిల్లా ఐజేయు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ శ్రీనివాస్ గారితో పాటు ఐజేయు జిల్లా కోశాధి కారి కుమార్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, టెంజు జిల్లా అధ్యక్షుడు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యకుడు చంద్రశేఖర్, రజినికాంత్, చిట్యాల అధ్యక్షుడు రాము, ఐలయ్య యాదవ్‌తోపాటు జిల్లాలోని 11 మండలాలకు చెందిన ఐజేయు నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లపైనే కేసులు పెట్టడం ఎంతవరకు సబబు : దేవేందర్

నవతెలంగాణ - ములుగు

ఇటీవల ములుగు మండలం లోని జాకారం గ్రామం లోని గట్టమ్మ దేవాలయం పూజారుల విషయంలో ముది రాజ్‌లకు నాయకపోడు లకు మధ్య ఘర్షణ తోపులాట జరిగిన విషయం విధితమే. ఈ ఘటనలో కేవలం ముదిరాజ్‌ల పైనే కేసు పెట్టడం ఎంత వరకు సబబు అని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ప్రకటనలో అన్నారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ముదిరాజ్‌లకు ఇవ్వగా పూజా కార్యక్రమాలు కోసం గట్ట మ్మ దగ్గరకు వెళ్లగా నాయకపోడ్ వారు ఘర్షణకు దిగారని, ఇరు వర్గాల వారికి గాయాలయ్యాయని అన్నా రు. ఘర్షణ కు ప్రేరేపించిన నాయకపోడు వారి పై కేసు లు పెట్టకుండా ముదిరాజ్‌లపైనే అట్రాసిటీ కేసు పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం పక్షపాత వైఖరి వీడి కోర్టు ఉత్తర్వులు అమలు పరచాలని ఆయన కోరారు.



మాస్ కాపీయింగ్‌కు
తావు లేకుండా
చర్యలు

సీఐ వి శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇంటర్మీడియట్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టినట్లు పసర సీఐ వి శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఎస్ఐ షేక్ మస్తాన్ తో కలిసి సీఐ శంకర్ పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి అధికారుల ద్వారా పరీక్ష జరుగుతున్న తీరు ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీయింగ్ పాల్పడకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. అంతే కాకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు. స్టూడెంట్స్ మన ధైర్యంతో పరీక్షలను ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో సెయింట్ పీటర్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఏ గ్రూప్ ఆఫ్ కాంటెంపరరి ఆర్టిస్ట్ ఇంటలెక్చువల్ కలరింగ్ కాంపిటీషన్ ఢిల్లీ వారు నిర్వహించిన జాతీయస్థాయి అవంతిక డ్రాయింగ్ కాంపిటీషన్లో హనుమకొండ ఓల్డ్ బస్సు డిపో రోడ్ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ సీనియర్ సెకండరీస్కూల్ పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో అత్యధిక బహుమతులు సాధించారు. సరోజగుప్త అవార్డ్స్4, సిల్వర్ జూబ్లీ అవార్డ్స్ 4, గోల్డ్ మెడల్స్ 54, సిల్వర్ మెడల్స్ 107, బ్రౌన్స్ మెడల్స్ 124 అత్యధిక బహుమతులు సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ డాక్టర్ గోపు మాథ్యూస్ రెడ్డి, డైరెక్టర్ సునీత రెడ్డి విద్యార్థులు బహుమతులు సాధించినందుకు అభినందించారు. డ్రాయింగ్ టీచర్ రాపోలు శ్రీనివాస్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం యాజమాన్యం అభినందించారు.

కాంగ్రెస్ ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోవాలి

- ఎల్ఆర్ఎస్ రద్దుకై నేడు బీఆర్ఎస్ ధర్నా
- కుడా మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజ్



నవతెలంగాణ-హన్మకొండ

గత ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ పై రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఎల్ ఆర్ ఎస్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని బి ఆర్ఎస్ నాయకులు మాజీ కూడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజు యాదవ్ లు డిమాండ్ చేశారు.హనుమకొండ బాలసముద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కూడా మాజీ చైర్మన్ లు మర్రి యాదవ రెడ్డి,సుందర్ రాజు యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడారని అన్నారు. అప్పటి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ఎవరు ప్రభుత్వానికి డబ్బులు కట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి డబ్బులు దోచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని విమర్శించడాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క (ఎల్ఆర్ఎస్) లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అధికారంలోకి రాగానే ఆ పార్టీ నేతలు మాట మార్చుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల రక్తం పిండడానికి మళ్లీ ఎల్ఆర్ఎస్ ను ప్రవేశపెట్టిందని ఆరోపణలు చేశారు. అప్పుడు మాట్లాడినటువంటి వారు ఇప్పుడు కేబినెట్ లో ఉండి మార్చి 31వ తేదీ లోపల ఎల్ ఆర్ ఎస్ కట్టుకోవాలని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా అప్పటి ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న 25 లక్షల 44 వేల మంది లబ్ధిదారులు రూ. వెయ్యి కట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇప్పుడు వారి పై లక్షల రూపాయల భారాన్ని మోపేందుకు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. తద్వారా 20,000 కోట్ల రూపాయలు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి ఎల్ ఆర్ ఎస్ లబ్ధిదారులు ఎవరూ కూడా డబ్బులు కట్టకూడదని, ఎలాంటి రుసుము లేకుండా వారికి ఎల్ఆర్ఎస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజల తరఫున ఉద్యమం చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు.అందుకోసం బుధవారం ఉదయం 10 గంటలకు హనుమకొండ ఏకశిలా పార్కు సమీపంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. దీనికి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, జోరిక రమేష్,మట్టపెల్లి రమేష్,జానికి రాములు, పరశురాం, మనోజ్ రఘు,కనకరాజు,చాగంటి రమేష్, శ్రీకర్, శ్రీధర్,సదాంత్, శ్రీకాంత్,కిష్ట, అఫ్జల్,వినయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి మానసిక వికలాంగురాలు తరలింపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

మతిస్థిమితంలేని ఓ అనాథ మహిళను మంగళవారం సఖి సెంటర్ వారి సహకారంతో మహిళ మానసిక వికలాంగుల ఆశ్రమానికి తరలించారు. ఈసందర్భంగా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ వరంగల్ చౌరస్తాలో మతిస్థిమితం లేని ఓ మహిళ గత నాలుగు రోజులుగా రోడ్డుపై తిరుగుతుండగా తాను రెండు రోజుల క్రితం సఖి సెంటర్ వాళ్లకు సమాచారం అందించగా వారు స్పందించలేదన్నారు. మంగళవారం తాను ఉమెన్స్ కమిషన్ కు ఫోన్ చేసి విషయం తెలుపగా వారు వెంటనే స్పందించి సఖి సెంటర్ వాళ్లను వరంగల్ చౌరస్తాకు పంపించగా తాను వెళ్లి పోలీసుల సహకారంతో సదరు మహిళను వాహనంలో ఎక్కించి మానసిక వికలాంగుల ఆశ్రమానికి పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, సఖి సెంటర్ సిబ్బంది, పోలీసులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి




విద్యుత్ ఘటనలో మృతి చెందిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మంగళవారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అన్నారు. ప్రభుత్వం వచ్చే సంక్షేమ పథకాలు దానితోపాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తో వచ్చే ఎక్స్ గ్రేషియా వచ్చేవిధంగా ఎమ్మెల్యేతో మాట్లాడి సాయం అందించే విధంగా చేస్తామన్నారు. జరిగిన ఈ ఘటన విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే అని అన్నారు. వారంరోజులుగా ఆ ప్రాంత తండావాసులు అధికారుల వెంట పడ్డ వాళ్లు పట్టించుకోలేదని శ్రీనివాస్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మరణాలకు కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గొడుగు బిక్షపతి, మండల యూత్ నాయకుడు నరెడ్ల సంతోష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ అవగాహనపై ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో స్వీప్ అవగాహనపై అంగ న్వాడీ టీచర్లు, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ఐకెపి సిబ్బంది, మల్టీపర్పస్ మహిళలతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీవో రంజిత్ కుమార్ ఏపీఎం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఓటర్ ఆవశ్యకత గురించి వివరించారు. 18 ఏళ్ళ పైబడిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీయడానికి కొత్త సాంకేతిక ఆలోచనలు

- బిట్స్‌లో శ్రేష్ఠ-2024 జాతీయ స్థాయి సమ్మేళనం

నవతెలంగాణ-నర్సంపేట

విద్యార్థులు కొత్త సాంకేతిక ఆలోచనలతో ప్రతిభను చాటుకోవాలని ఎన్ఐటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డీ.శ్రీనివాసచారి అన్నారు. మంగళవారం మండలంలోని లక్నేపెల్లిలో బిట్స్ కళాశాలలో శ్రేష్ఠ-2024, ఫార్మఉత్సోషియా 2024 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శ్రీనివాసచారి ప్రసంగించారు. కొత్త సాంకేతిక ఆలోచనలు కార్యరూపం దాల్చడానికి నూతన అంకురాలను ప్రారంభించడానికి జాతీయ స్థాయి సమ్మేళనల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునే అవకాశం దొరుకుతుందన్నారు. విద్యార్థులు నూతన సాంకేతిక ఆలోచనలకు పదునుపెట్టి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఫార్మఉత్సోషియా-24 ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన సీడీఎస్‌సీఓ హైదరాబాద్ డీఐ, మెడికల్ డివైస్ ఆఫీసర్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో డిజిటలైజేషన్ ప్రాముఖ్యతన వాటి ఉపయోగాలను వివరించారు.ఈ జాతీయ స్థాయి సమ్మేళనంలో 800 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు, ఫార్మసీ నుంచి 300ల మంది విద్యార్థులు పాల్గొని తమ ఆలోచనలు పంచుకున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బయోలాజికల్ ఈ-లిమిటెడ్ హైదరాబాద్ డిప్యూటీ మేనేజర్, టీఏం హెడ్ డాక్టర్ బి.రామ్‌ప్రసాద్, బాలాజీ విద్యా సంస్థల సెక్రెటరీ డాక్టర్ జీ.రాజేశ్వర్‌రెడ్డి, బిట్స్ ప్రిన్సిపాల్ వీఎస్.హరిహరన్, ఫార్మసీ ప్రిన్సిపాల్ ఏ.శ్యామ్ సుందర్, సమ్మేళనం కోఆర్డినేటర్లు ఎం.శ్రీధర్, ఫార్మసీ కళాశాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కో- కన్వీనర్ డాక్టర్ పీ.రవి, టీ మనీష్, కళాశాల అన్యూవల్ డే కన్వీనర్ ఎల్.సంపత్, అకాడమీ కోఆర్డినేటర్ వీ.నారాయణ, సీఏవో ఎస్.సురేష్, ఎస్.ఫణీంద్ర, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాను రేఖ,కల్చరల్ కోఆర్డినేటర్లు జీ.విజయ్ కుమార్, కోఆర్డినేటర్లు ఏ.కరుణశ్రీ విభాగాధిపతులు పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్ పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్కులో పెయింటర్ కార్మికులు ఎన్నుకున్నారు. పెయింటర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎం.డి.అబ్దుల్ రజాక్ (గౌస్), ఉపాధ్యక్షులుగా జి.ఎల్లేష్, ఎస్.డి.సాధిక్, ఈ.సతీష్, షఫిక్, అజారుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. షబ్బీర్, కోశాధికారిగా శ్రీకాంత్, సంయుక్త కోశాధికారిగా ఎస్‌కె.ఖదీర్, ముఖ్య సలహాదారులుగా బస్కె రాజు, రాజారపు రాజు, ఒడిశాల దిలిప్, హఫీజ్, పట్టాభి, సొరం మహేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. పెయింటింగ్ కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల వలన స్థానిక కార్మికులకు పనిలేకుండా పోయిందని, వారు తక్కువ వేతనానికి పని చేయడం ద్వారా పనికరువైందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అందరం కలిసి పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్‌లోని అన్ని మండలాల నుండి పెయింటింగ్ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం జుట్టుకొండ కొమురమ్మ-సాయిలు కుమారుడు రమేష్-ఉమా దంపతులు వడ్లకొండ గ్రామ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం 50,116లు మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ కు అందజేశారు.